## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:296 | గురువారం మే 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

**రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి**

**పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. పేజి 2లో ▶

## ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు అస్సాం అసెంబ్లీ ఆమోదం



2లో

### నాయకులు, కార్యకర్తలు ఐక్యతను చాటుకునే వేదిక మహానాడు: పల్లా శ్రీనివాసరావు


2లో

### 'మృతదేహాన్ని ఎవరెస్ట్‌పైనే వదిలేస్తాం'.. హైదరాబాదీ పర్వతారోహకుడి కుటుంబం


2లో

## మహిళలకు టిడిపి పెద్దపీట

- పార్టీ పరంగా 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం
- తీర్మానం ప్రతిపాదించిన వర్కింగ్ ప్రసిడెంట్ లోకేశ్


2లో

### ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు..

**డ్రైవింగ్ లైసెన్స్‌లు స్వాధీనం**



హైదరాబాద్: నగరంలోని ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. నాగోల్, కొండాపూర్, మేడ్చల్ కార్యాలయాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్ ఫీజుకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం వద్ద 150 ప్రింటెడ్ ఆర్సీలు, డీఎల్‌లు.. నాగోల్ కార్యాలయంలో ఏజెంట్ల వద్ద రూ.2.41 లక్షలు, డ్రైవింగ్ స్కూల్ యజమాని సుధాకర్‌రెడ్డి వద్ద 184 డ్రైవింగ్ లైసెన్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. ధ్రువపత్రాల మంజూరులో దళారుల పాత్రను ఏసీబీ గుర్తించింది. ఈ అవకతవకలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.


### గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల ఘర్షణ..

**కిందపడిన ఫిరోజ్‌ఖాన్**



హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్ సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హజ్రీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## పాలకుల నిర్దేశాలే న్యాయ నిర్ణయాలా?

'న్యాయవ్యవస్థ విశ్వసనీయత కోల్పోతే ఇక మిగిలేదేమీ ఉండదు. స్వతంత్ర న్యాయవ్యవస్థ రాజ్యాంగ జీవ లక్షణం. అది లేకపోతే.. న్యాయమూర్తులు ఉంటారు, కోర్టులు ఉంటాయి, తీర్పులు ఉంటాయి. అయితే వాటి హృదయమూ, ఆత్మ కనుమరుగైపోతాయి' అని జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్ (సుప్రీంకోర్టు న్యాయమూర్తి) అన్నారు. ఇటీవల పుణేలో వెలువరించిన ఒక స్మారకోపన్యాసంలో కేంద్ర ప్రభుత్వ అభీష్టం మేరకే ఒక హైకోర్టు న్యాయమూర్తిని బదిలీ చేస్తున్నామని కొలీజియం స్వయంగా తన మినిట్స్‌లో రికార్డు చేసిందని కూడా ఆయన వెల్లడించారు. రాజ్యాంగానికి నిబద్ధమై స్వతంత్రంగా వ్యవహరించాల్సిన న్యాయవ్యవస్థ ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ పనిచేస్తోందని అనడానికి అది ఒక స్పష్టమైన నిదర్శనం.

'న్యాయవ్యవస్థ పార్టీ రాజకీయాలకు దూరంగా, దృఢ చిత్తంతో వ్యవహరించాలి. ప్రభుత్వంలో మార్పులకూ, న్యాయవ్యవస్థకూ ఏ మాత్రం సంబంధం ఉండకూడదు. అది అందరి పట్ల సదుద్దేశం, సానుభూతితో వ్యవహరించాలి కాని ఎవరి పక్షానా కొమ్ముకాయకూడదు' అని సుప్రీంకోర్టు ప్రారంభ సమావేశంలో తొలి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరిలాల్ జె కానియా ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయాయి. అది ఎలా అమలువుతుందని సమీక్షించుకుంటే సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణాలు సమున్నతమయ్యాయా లేక దిగజారిపోయాయా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.నిజానికి మన రిపబ్లిక్ చరిత్రలో మొదటి పాతికేళ్లవరకు న్యాయవ్యవస్థ తన ఉనికిని కాపాడుకునేందుకు, ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పరిధిని నిర్ణయించడంలో తన వంతు బాధ్యతను నిష్పాక్షికంగా నిర్వర్తించింది. ముఖ్యంగా అధికరణలు 14, 15, 19, 31లను సుప్రీంకోర్టు నిర్వచించింది. ప్రాథమిక హక్కులను మార్చేందుకు ఏ మాత్రం వీలు లేదని 1967లో గోలక్‌నాథ్ కేసులో స్పష్టం చేస్తే, రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంట్‌కు లేదని 1973లో కేశవానంద భారతి కేసులో మరింత తేటతెల్లం చేసింది. 1971లో అఖండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ న్యాయవ్యవస్థతో చెలగాటమాడారు. ఆమె చర్యలకు వత్తాసు పలికిన న్యాయవ్యవస్థ పతనానికి పరాకాష్ఠ ఏడీఎం జబల్పూర్ కేసు. వేలాది రాజకీయ ప్రత్యర్థులను, జర్నలిస్టులను అరెస్టు చేసినప్పుడు ప్రజలు తమ ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చా అని అడిగితే సుప్రీంకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అత్యంత దుర్మార్గమైన తీర్పు వెలువరించింది. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు ఆర్టికల్ 21 క్రింద జీవించే హక్కే లేదని ఆ ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు-- ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏఎన్ రే, జస్టిస్ పి.భగవతి, జస్టిస్ ఎంహెచ్ బేగ్, జస్టిస్ వై.వి.చంద్రచూడ్ (రెండేళ్ల క్రితం సీజేఐగా రిటైరైన డివై చంద్రచూడ్ తండ్రి)-- ఏకగ్రీవంగా తీర్పునిచ్చారు. 'ఎమర్జెన్సీ పేరిట కాల్చి చంపినా అడగకూడదంటారా?' అని ఈ కేసులో నిరసన తీర్పు చెప్పిన ఏకైక న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా ప్రశ్నించినప్పుడు 'మిలార్డ్, చట్టం అదే చెబుతున్నది' అని నాటి అటార్నీ జనరల్ జవాబిచ్చారట!

న్యాయవ్యవస్థ చరిత్రలో చీకటి రోజులు అనదగిన ఎమర్జెన్సీ తర్వాత సుప్రీంకోర్టు ఎన్నో ఆత్మవిమర్శలు చేసుకుంది. ఎన్నో దిద్దుబాటు చర్యలను తీసుకుంది. ఎమర్జెన్సీ వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లిస్తూ రాజ్యాంగమే సుప్రీం అని ప్రకటించింది. అనేక ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలకు అవకాశం కల్పించింది. జైలులో విచారణ లేకుండా కునారిల్లుతున్న వేలాది ఖైదీలను విడుదల చేసింది. కట్టుబానిసలను విముక్తి చేసింది. న్యాయవ్యవస్థలో నియమాకాలకు కొలీజియం పద్ధతిని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ప్రజల హక్కులను, పర్యావరణాన్ని, పనిచేసే మహిళల ప్రయోజనాలను పరిరక్షించింది. రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా గద్దె దించడాన్ని అడ్డుకున్నది. చట్టసభల్లోనే ప్రభుత్వాలు మెజారిటీని నిరూపించుకోవాలని నిర్దేశించింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ప్రయోజనాలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులెన్నో. ఒక దశలో న్యాయవ్యవస్థ క్రియాశీలత అబ్బురపరిచేలా కనపడింది.

ఇవాళ ఎమర్జెన్సీ రోజులు లేకపోవచ్చు. కాని న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయి. జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్ లాంటి న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ స్వతంత్రతలో ఎవరూ చొరబడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉన్నదని, న్యాయమూర్తుల రాజకీయ, సైద్ధాంతిక అభిప్రాయాలు బెంచ్‌లో నిర్ణయాలను ప్రభావితం చేయకూడదని అన్నారంటే తరిచి చూసుకోవాల్సిన అవసరం ఉన్నది. న్యాయమూర్తులు బయటి నుంచి వచ్చే ఒత్తిళ్లకు ప్రభావితం కాకూడదని, తమకొచ్చే ఆదాయంతో తృప్తిగా జీవించలేని న్యాయమూర్తులను వ్యవస్థనుంచే తొలగించాలని మరో ప్రస్తుత సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఒక కళంకిత న్యాయమూర్తి వ్యవస్థకే మచ్చలాంటి వాడని ఆమె వ్యాఖ్యానించారు. 'నిష్పాక్షికత న్యాయవ్యవస్థ ఆత్మ, స్వతంత్రత న్యాయవ్యవస్థ నరాల్లో ప్రవహించే రక్తం' అని ఒడిషా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ అన్నారు. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు రాజధానిలో జరిగిన అల్లర్లపై పోలీసులను నిశితంగా ప్రశ్నించారు. దీంతో రాత్రికి రాత్రే ఆయనను మరో హైకోర్టుకు బదిలీ చేశారు.అసలు న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ గురించి వ్యాఖ్యానించాల్సిన అవసరం ఎందుకు వస్తోంది? సామాన్య ప్రజలకు న్యాయం చేయాల్సిన, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన సర్వోన్నత న్యాయస్థానం సంపన్నవర్గాలకు, ప్రభుత్వ ప్రయోజనాలకు, రాజకీయ నాయకులకు మాత్రమే అధికంగా ప్రతిస్పందిస్తోందని, పలుకుబడిగల వారికే వేగంగా తీర్పులు వస్తున్నాయని ఎందుకు విమర్శలు చెలరేగుతున్నాయి? ఒక కేసు ఫలానా బెంచి వద్దకు వెళితే ఫలానా నిర్ణయం వస్తుందని చెప్పగలిగే పరిస్థితి ఎందుకు వస్తోంది? ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా న్యాయవ్యవస్థపై రాజకీయ ప్రభావం, దళారీల పాత్రపై అత్యధికంగా చర్చ జరుగుతోంది. దేశం ఒక నియంతృత్వ రాజ్యంగా మారిపోతోందని, రాజకీయంగా సున్నితమైన కేసుల్లో న్యాయం కొరవడిందని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దుశ్యంత్ దవే మాటలు కొట్టివేయవలసినవి కాదు.

## నాయకులు, కార్యకర్తలు ఐక్యతను చాటుకునే వేదిక మహానాడు: పల్లా శ్రీనివాసరావు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యతను చాటుకునే వేదిక మహానాడు అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. మహానాడు ప్రారంభం సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు.. ఇప్పటి వరకూ పార్టీ ప్రయాణం, భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలు ఇతర అంశాలను ఈ వేదిక ద్వారా చర్చించుకుందామన్నారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు 2026 ద్వారా లక్షల సంఖ్యలో నేతలు, కార్యకర్తలు అనుసంధానమై ఉన్నారని తెలిపారు. దేశంలో వివిధ రాజకీయ పార్టీలు వచ్చి కాలగర్భంలో కలిసి పోయాయని, తెదేపా ఒక్కటే నిత్యచైతన్యంతో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలందరికీ అవకాశాలు కల్పిస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన 23 నెలల్లోనే అన్ని నామినేటెడ్ పదవులూ కార్యకర్తలకు ఇచ్చామని, భవిష్యత్తులోనూ ఇంకా వస్తాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేలా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్-2047 రూపొందించారన్నారు. 63 శాతం యువతకు పార్టీలో ప్రాధాన్యత దక్కుతోందన్నారు. 26 ఏళ్లకే రామ్మోహన్ నాయుడు ఎంపీ, తర్వాత కేంద్రమంత్రి అయ్యారన్నారు. గంటి హరీష్ 27 ఏళ్లకు ఎంపీ అయ్యారని వివరించారు. గతంలో అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు లాంటి నేతలు చిన్నవయసులోనే పార్టీలో కీలక నేతలుగా ఎదిగారని పల్లా శ్రీనివాసరావు గుర్తుచేశారు.

## 'మృతదేహాన్ని ఎవరెస్ట్‌పైనే వదిలేస్తాం'.. హైదరాబాదీ పర్వతారోహకుడి కుటుంబం

మొదటిపేజీ తరువాయి

గతవారం పర్వతారోహణ ముగించుకొని దిగువకు వస్తుండగా ఎవరెస్ట్ (వీ జుజవతీవర్)పై హైదరాబాద్‌కు చెందిన పర్వతారోహకుడు అరుణ్ కుమార్ తివారీ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే మృతదేహాన్ని పర్వతంపైనే వదిలి వేయాలని నిర్ణయించుకున్నట్లు అతడి కుటుంబసభ్యులు వెల్లడించారు. మృతుడి బావమరిది సుధీర్ ఉపాధ్యాయ మాట్లాడుతూ.. శివుని నివాసమైన పర్వతాలలో అరుణ్ కుమార్ ప్రాణాలు వదిలారు కాబట్టి అక్కడే వదిలేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని నగరానికి తీసుకువచ్చేందుకు చేపట్టే ప్రక్రియలు ముగిసే సరికే మృతదేహం చాలా దెబ్బతింటుందని.. మంచులో నుంచి దానిని తీసే ప్రక్రియ కూడా చాలా ఖర్చుతో కూడుకున్నదని అన్నారు. అందువల్ల ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఎవరెస్ట్ యాత్రను నిర్వహించిన నేపాల్‌కు చెందిన పయనీర్ అడ్వెంచర్స్ డైరెక్టర్ నివేశ్ కర్కి మాట్లాడుతూ 2025లో కూడా ఎవరెస్ట్ అధిరోహించడానికి తివారీ ప్రయత్నించగా.. ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో 7200 మీటర్ల ఎత్తు నుంచి వెనుదిరిగినట్లు పేర్కొన్నారు. గత వారం ఎవరెస్ట్‌ను విజయవంతంగా అధిరోహించి కిందకు దిగుతుండగా అస్వస్థతకు గురై శిఖరానికి కొంచెం దిగువన ఉన్న హిల్లరీ స్టెప్ (డెత్ జోన్) సమీపంలో కన్నుమూసినట్టు పేర్కొన్నారు. అది చాలా ఎత్తులో ఉన్నందున అక్కడి నుంచి మృతదేహాన్ని కిందకు తీసుకురావడం చాలా ప్రమాదకరమైన.. ఖరీదైన ప్రక్రియ అని పేర్కొన్నారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల ఘర్షణ..

మొదటిపేజీ తరువాయి

ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

## అకాల వర్షంతో

### చల్లబడ్డ వాతావరణం



భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబూనగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

మొదటిపేజీ తరువాయి

మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ ఫోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## మహిళలకు టిడిపి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి

మహానాడు వేదికగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రతిపాదన చేశారు. పార్టీ పరంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రతిపాదిస్తూ కీలక చర్చకు శ్రీకారం చుట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయాల్లోనే కాక జాతీయస్థాయిలో కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రతిపాదన మరింత ప్రాధాన్యాన్ని తీసుకువచ్చింది. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, నిర్ణయాత్మక స్థానాల్లో వారికి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నిర్ణయం ఉందని నాయకులు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే అంశంతో సంబంధం లేకుండా పార్టీ అంతర్గత వ్యవస్థలోనే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లోకేశ్ ప్రతిపాదించడం విశేషంగా మారింది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ భవిష్యత్తు కార్యాచరణలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడు వేదికగా వచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

## ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు అస్సాం అసెంబ్లీ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు అస్సాం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఉత్తరాఖండ్, గుజరాత్ తర్వాత దీనికి ఆమోదం తెలిపిన మూడో రాష్ట్రంగా నిలిచింది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల (ఆర్టికల్ 44) ప్రకారం.. దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలనేది దీని ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ (ఎఱఎఝఱ్ఖ దీఱంఝ ఝఖతీఝ) మాట్లాడుతూ.. యూసీసీ అమలుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ చట్టం అమలుపై సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చామన్నారు. యూసీసీ అమలుతో సమాజంలో చాలా విషయాల్లో ఏకరూపత వస్తుందన్నారు. మహిళలను రక్షించడం, వారి గౌరవం, సమానత్వాన్ని నిర్ధరించడం ఈ బిల్లు లక్ష్యమని పేర్కొన్నారు.

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ నివాసంపై ఈడీ దాడులు

యూసీసీలోని కీలక అంశాలు!

వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగ సమానత్వాన్ని సాధించేలా ఉంటుంది.

మతాలతో సంబంధం లేకుండా సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది.

సహజీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనలను యూసీసీలో పొందుపరిచారు. సహ జీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరఫున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

అన్ని మతాలకు చెందిన స్త్రీ, పురుషులకు కనీస వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది.

అన్ని మతాల్లో బహుభార్యత్వంపై నిషేధం

హలాల్ విధానంపై నిషేధం

ఇది ఓ రాజకీయ అజెండా: కాంగ్రెస్

భాజపా తమ రాజకీయ అజెండాలో భాగంగా ఈ చట్టాన్ని చేసిందని కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) ఆరోపించింది. యూసీసీలో పొందుపరిచిన బాల్య వివాహాలు, విడాకులు, భరణం, బహుభార్యత్వం వంటి సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయని కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత వాజెద్ అలీ చౌదరి పేర్కొన్నారు. వాటి కోసం కొత్త చట్టాన్ని అమల్లోకి తేవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని.. ఆదివాసీలను మినహాయించే ఈ చట్టాన్ని ఏకరీతి చట్టం అని ఎలా అంటామని ప్రశ్నించారు.

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్‌ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు.

# బీపీఎల్ కార్డుదారులకు సమాచారం ఉచితం:ఆర్ టిఐ ఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.కొర్ర, కిషన్ నాయక్

**●పోస్టల్ చార్జీలు రూ,50 వరకు చెల్లించనాక్కరలేదు.**

**జన సముద్రం న్యూస్ మే 27.దేవరకొండ జిల్లా. నల్గొండ**

దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న బీపీఎల్ కార్డుదారులు ఎన్ని పేజీల సమాచారాన్నైనా ఉచితంగా పొందవచ్చు. చాలా మంది సహ చట్టం ప్రజా సమాచార అధికారులు దరఖాస్తు రుసుం మాత్రమే బీపీఎల్ కార్డుదారులకు ఉచితం, ఇచ్చే సమాచారం పేజీకి రూ.2 చొప్పున చెల్లించి తీసుకోవాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఈ చర్యలు నిబంధ నలకు విరుద్ధం. అయితే బీపీఎల్ కార్డుదారులు దరఖాస్తురుసుంతోపాటు ఎటువంటి రుసుం చెల్లించకుండా కోరిన సమాచారాన్ని కూడా ఉచితంగా పొందవచ్చు. దరఖాస్తుదారుకు పంపే సమాచారం నిమిత్తం రూ. 50ల వరకు పోస్టల్ చార్జీలను అధికార యంత్రాంగం భరించాలి. అయితే పోస్టల్ ఛార్జీలు రూ. 50 దాటితే ఆ అదనపు రుసుంను మాత్రం దరఖాస్తుదారు చెల్లించాలి. ఈ విషయం సమాచార హక్కు చట్టం-2005 నిబంధనలు 2012లో స్పష్టంగా ఉంది. అదే విషయాన్ని ధ్రువీకరిస్తూ కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, ప్రజా సమస్యలు ఫించన్ల మంత్రిత్వ శాఖ కూడా 31-7-2012 తేదీన ఉత్తర్వు జారీ చేసింది. గతంలో ఇదే శాఖ బీపీఎల్ కార్డుదారులు సమాచారం కాపీల కోసం రుసుం, పోస్టల్ ఛార్జీలను చెల్లించనక్కరలేదని పేర్కొంటూ ఆఫీసు మెమోరాండం (నెంబర్ 12/9/2009-ఐఆర్ తేది : 24-5-2010) జారీ చేసింది కూడా కాగా బీపీఎల్ కార్డుదారులకు సమాచారం ఉచితమని సహ చట్టంలోని సెక్షన్ 7 (5) కూడా చెబుతుంది.



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో (ఫైలు నెంబర్లు సీఐసీ/ఎస్ఎం/ఏ/2011/001689 తేది :19-9-2012, 2/22/2/2012/000795 తేది 11-12-2012) కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పులు బీపీఎల్ కార్డుదారులకు అండగా నిలిచాయని చెప్పవచ్చు. బీపీఎల్ కార్డుదారులకు ఉచితంగా సమాచారం అందించాలన్న ప్రభుత్వ ఆశయానికి వక్రభాష్యాలు చెప్పి దరఖాస్తుదారుల్ని తిప్పలు పెట్టిన అధికారులకు ఈ అప్పీళ్లలో సమాచార కమిషన్ అక్షింతలు వేసింది. దారిద్ర రేఖకు దిగువున ఉన్న పేదలకు దరఖాస్తు రుసుం మినహాయింపు మాత్రమే కాదు, కోరిన మొత్తం సమాచారాన్ని కూడా అధికార యంత్రాంగం ఉచితంగా ఇవ్వాలని ఈ కేసుల్లో అప్పటి కేంద్ర సమాచార ప్రధాన కమిషనర్ సత్యానంద మిశ్రా ఆదేశించారు. ఇదిలా వుండగా తెల్ల రేషన్కార్డు హాటరీల్డర్లు దరఖాస్తు రుసుము మాత్రమే కాదు కోరిన సమాచారానికి రుసుము చెల్లించనక్కరలేదని ఒరిస్సా హైకోర్టు కూడా తీర్పు చెప్పింది. సమాచారం మొత్తాన్ని ఉచితంగా ఇవ్వాలని కుంజా బీహారీ పాత్రో అనే పౌరుడు దాఖలు చేసిన పిటిషన్ పై ఇచ్చిన తీర్పులో హైకోర్టు పేర్కొంది.

సెక్షన్ 7 (5)

.రుసుం మినహాయింపు ఎవరికి

సహ చట్టం ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న నిరుపేదలు సమాచార హక్కు దరఖాస్తులకు రుసుం చెల్లించనక్కర లేదు. స.హ.చట్టం సెక్షన్ 7 (5) ప్రకారం ... సమాచారాన్ని అచ్చు రూపంలోనో, ఎలక్ట్రానిక్ రూపంలోనో అందించాల్సినపుడు, నిర్ణయించిన రుసుం సబ్ సెక్షన్ (6)కు లోబడి దరఖాస్తుదారు చెల్లించాలి. సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (1), సెక్షన్ 7లోని సబ్ సెక్షన్లు (1), (5) నిబంధనల ప్రకారం ఆ నిర్ణయించిన రుసుం సహేతుకంగా ఉండాలి. కాగా ప్రభుత్వం నిర్ణయం ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారి నుంచి ఎలాంటి రుసుం వసూలు చేయరాదని చట్టంలో స్పష్టంగా పేర్కొంది. తెలుపు రేషన్ కార్డుదారులంతా దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారే వారంతా దరఖాస్తు రుసుం నుంచి మినయింపు పొందినట్టే దరఖాస్తుకు రేషన్ కార్డు జిరాక్సు జతచేయాలి. సలహాలు సూచనలు ప్రజా సమస్యలపై 9885122095 ని సంప్రదిచగలరాని కిషన్ నాయక్ తెలిపిన్నారు.

# పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించిన ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 27**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో గత ప్రభుత్వ హయాంలో కైతలపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళలో 62 ఇళ్లను అమృత నగర్ తండా వాసులకు మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ .. శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గార్ల చేతుల మీదుగా బుధవారం ఇళ్ల పట్టాలు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ. ఫతేనగర్ లో నిరుపేదలైనటువంటి అమృత నగర్ తండావాసులు ఎంతో దుర్భర స్థితిలో ఉండేవారని.. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వంలో అక్కడున్న 67 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించామని... ఇప్పుడు మిగిలిన 62 మంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు...గత ప్రభుత్వంలో కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ళు దాదాపు 40 వేలు ఉన్నాయని.. అవి కూడా విడతల వారీగా కేటాయిస్తూ..కూకట్పల్లి నియోజకవర్గం లో నిరుపేదనైనటువంటి వారికి కేటాయించాలని కోరారు. ఖైతలాపూర్ లో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించే సమయంలో స్థానిక గ్రామస్థులు అడ్డుపడగా వారికి పది శాతం ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ వారికి కూడా ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న విలేకరులకు గతంలో ఇళ్ల స్థలాల పట్టాలు జారీ చేసినప్పటికీ స్థలాలు మాత్రం ఇవ్వలేదని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖైతలాపూర్ ఇళ్లకు బంజారా భవన్ అనే పేరును పెట్టడంతో పాటు స్థానికంగా కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే... చాలామందికి ఇందిరమ్మ ఇల్లు అంటే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అన్న అభిప్రాయం లో ఉన్నారని.. దీనిపై అధికారులు సమగ్రంగా వారికి వివరించాలని తెలిపారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మంచినీరు, డ్రైనేజ్ వ్యవస్థ ఎప్పటికీ ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి శ్రీధర్ బాబుని కోరడం జరిగింది. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి, జోనల్ కమిషనర్, అధికారులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .





# ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్..

**● రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 27**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీస్ మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు మరింత స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని పోలీస్ సిబ్బందికి సూచించిన ఎస్పీ,దూర ప్రాంతాల నుండి పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలు ప్రస్తుత ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.





అనంతరం పోలీస్ అధికారులతో సమావేశమైన ఎస్పీ మాట్లాడుతూ, యువతను గంజా వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందన్నారు. గ్రామ స్థాయిలో రాత్రి పహారా (నైట్ పట్రోలింగ్) విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.

అలాగే తమ పరిధిలో ఉన్న హోటల్స్, లాడ్జలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు.

గంజా వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

గంజా సంబంధిత సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే 8712656999 నంబర్కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీస్ ప్రజలను కోరారు.

# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తే ఊరుకునేది లేదు..

**●కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్.**

**మహేశ్వరం, మే 27, జనసముద్రం న్యూస్:**

భారత్ ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ధ్వజమెత్తారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో మాజీ మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటే అభివృద్ధిని అడ్డుకున్నట్టేనని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తు తరాల కోసం భారత్ ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఫార్మా ఏర్పడితే ఈ ప్రాంతం కలుషితమవుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పనులను ఓర్వలేకనే అడ్డుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటే బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, శివగంగ దేవాలయం చైర్మన్ అల్లెకుమార్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, ప్రధాన కార్యదర్శి హాజీ బాబా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లె బిక్షపతి సర్పంచులు నేనావత్ రాజు నాయక్, దేవేందర్ నాయక్, గొల్లూరి రాజు నాయకులు ఆవుల యాదయ్య, సుభాష్, యూత్ అధ్యక్షుడు ఆకాష్ గదగూటి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# "మన గ్రామం -- మన బాధ్యత" : హింగె

**●పర్యావరణాన్ని కాపాడుకుందాం -- ఆరోగ్యంగా జీవిద్దాం**

**ఎల్కతుర్తి, మే 27 (జనసముద్రం)**



పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల భూమి నిస్సారమవ్వడమే కాకుండా భవిష్యత్తు తరాల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో విస్తృతంగా చాటింపు కార్యక్రమాలు నిర్వహించి రైతుల్లో అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి కొయ్యలు, మొక్కజొన్న చొప్పలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు."పర్యావరణాన్ని కాపాడుకుందాం -- ఆరోగ్యంగా జీవిద్దాం" అనే నినాదంతో రైతుల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రీయ కర్బనం, మిత్ర పురుగులు నశించి నేల సారం దెబ్బతింటుందని తెలిపారు. అలాగే పొగ కారణంగా వాయు కాలుష్యం పెరిగి ప్రజల్లో ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పంట వ్యర్థాలను రైతులు ఆధునిక పద్ధతుల్లో వినియోగించుకోవాలని సూచించిన ఆయన, హార్వెస్టర్ల ద్వారా పొడి చేసి భూమిలో కలియదున్నడం, కంపోస్ట్ ఎరువుగా తయారు చేయడం, మల్చింగ్ విధానంలో నేల తేమను కాపాడడం, పుట్టగొడుగుల పెంపకానికి వరి గడ్డిని వినియోగించడం వంటి మార్గాలను వివరించారు.ఈ సందేశం ప్రతి రైతుకు చేరేలా గ్రామాల్లో టమ్‌టమ్ ద్వారా చాటింపు వేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అధికారులు, రైతు సంఘాలు, గ్రామస్థులు కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు."మన గ్రామం -- మన బాధ్యత... మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది" అని పేర్కొంటూ ఉమ్మడి జిల్లాలోని రైతాంగం మొత్తం పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలని భాస్కర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వల్బాపూర్ క్లస్టర్ ఏఈఓ బాబు, శ్రీధర్ రావు, రవీందర్ రావు, మొగిలి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

**●బండారు శ్రావణ్ కుమార్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**

**జన సముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ పట్టణ కేంద్రంలో గాయత్రి నగర్ కాలిని పక్కన ఉన్న శేష సాయి కాలనీలో నిలిచిపోయిన డ్రైనేజ్ వాటర్ ను సమస్యను పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ కి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి జాకీర్ కి బుధవారం రోజున సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఉన్న శేష సాయి కాలనీ వెంచర్లో గత రెండు సంవత్సరాల క్రితం ప్లాట్లు కొనుగోలు చేసుకుని కాలనీవాసులు ఇల్లు నిర్మాణం చేసుకొని కుటుంబాలతో ఉంటున్నారు.కాలనీలోని రోజువారీగా వచ్చే డ్రైనేజీ వాటర్ ఒకే చోటకు రావడంతో,వాటర్ నిలిచిపోయి మురుగు వాసన రావడంతో పందులు కుక్కలు,డ్రైనేజీ వాటర్ లో చనిపోవడంతో దుర్వాసనతో దోమలతో కాలనీలో ఉన్న వారు అనారోగ్యాలకు గురవుతున్నారు.కాలనీలోని నిలిచిపోయిన డ్రైనేజీ వాటర్ ను పక్కన ఉన్న గాయత్రీ నగర్ కాలనీలోని డ్రైనేజీ వాటర్ ను కలపాలనీ,ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని,డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.అదేవిధంగా కాలనీలో ఉంటున్న ఇండ్లకు ఇంటి నెంబరు పరిమిషన్ ఇవ్వాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్ నాయకులు బండారు శ్రీరాములు,గాడి శ్రీనివాస్,పబ్బతి యాదగిరి,కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై పురోహితులతో మహిళాశిశు సంక్షేమ శాఖ వారి అవగాహన సదస్సు.





**జన సముద్రం న్యూస్ మే 27 బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజులు అవగాహన కార్యక్రమాలలో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారు దివ్య క్షేత్రం భద్రాచలం లో బాల్యవివాహాలు పై అవగాహన కార్యక్రమాలు వివాహాలు జరిపించే పురోహితులతో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం వారు రూప స్వాతి మాట్లాడుతూ ఆడపిల్లలకి 18 సంవత్సరాలు మగవారికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు జరిపించాలని. బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించడం జరిగింది. బాల్యవివాహాలు జరిగినట్లయితే 1098 నెంబర్ కి కాల్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి అని వివరించారు. బాల్యవివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం వారు పురోహితులు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు తమ పురోహితులు జరిపించ రని , బాల్య వివాహాలు జరిగినట్లు మా దృష్టికి వచ్చినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేస్తామని తెలిపారు.

# అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యం రక్షణ చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ మే:27 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**



ఉబ్బనపల్లి ప్రసాద్ చుంచుపల్లి మండలం పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు కొనుగోలు ప్రక్రియ లోడింగ్ రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని వాటిని సుజాతనగర్‌లోని రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలింపు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కవర్లు ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు వర్షపు నీరు ధాన్యం నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్ రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు రైతులకు కేంద్రాల్లో తాగునీరు నీడ సదుపాయాలు వంటి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు ఈ పరిశీలనలో కలెక్టర్ వెంటడి సి ఓ ప్రేమ్ కుమార్ డి ఎం సతీష్ చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవో సుభాషిని ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కూకట్పల్లి డిపోకు నూతనంగా 60 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిన ప్రభుత్వం బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 27**



కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిన సందర్భంగా ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో అనేక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 545 ఈవీ బస్సులు నడుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. నగరంలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను యజమానులుగా నిలబెట్టామని రమేష్ అన్నారు. ప్రజా రవాణాలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

కూకట్‌పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. కూకట్‌పల్లి ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా మార్చేందుకు ఇకపై ఈవీ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని రమేష్ పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు.

# ఎమ్మార్పీఎస్ కీలక సమావేశం గో.టు 40 డేస్ ప్రోగ్రాం విద్యా, ఉద్యోగం పై యువతకు ముందుకు తీసుకుపోవడమే ప్రధానమైన ఎజెండా.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 27**





మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గంగపుత్ర భవనం లో ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి ఇసంపెల్లి సాయికుమార్ మాదిగ సారథ్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథుల ఎం ఎస్ పి తెలంగాణ అధ్యక్షులు ఇజం వెంకటస్వామి మాదిగ మరియు మహబూబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మడి వరకు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొనడం జరిగింది. గో టు 40 రోజుల ప్రోగ్రాం కోసమే మహబూబాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి 40 రోజులలో 18 మండలాలలో ఇన్చార్జిలో వేయడం జరిగింది సీనియర్స్ జూనియర్స్ వారి వారి సొంత మండలాల నుండి కాక ఆపోజిట్ మండలంలో ఇన్చార్జిలుగా నియమించి బీరుతో పాటు ఎంఎస్పి మహిళా లీడర్లు ఎంఎంఎస్ లీడర్లు వీహెచ్పీఎస్ లీడర్లు ప్రతి గ్రామంలో తిరిగేలా రాష్ట్ర అధ్యక్ష పిలుపు ఇవ్వడం జరిగింది. నేటి సాయంత్రం నుండే ఇన్చార్జిలు ఇవ్వబడిన మండలాలలో గ్రామస్థాయిలోకి వెళ్లి గ్రామాలలో ఉన్న పడినటువంటి యువతను విద్య పైన ఉద్యోగం పైన వారి భవిష్యత్తు నిర్ణయాలకు ఎమ్మార్పీఎస్ అండదండగా ఉంటుందని వాళ్లలో నైపుణ్యతను వెలికి తీసి ఆర్థికంగా ఎలా ఎదగాలి అన్న కోణంలో మాదిగ యువతీ యువకులకు ప్రోత్సహించడంలో ముందుండాలని అలాగే జులై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయిస్తూ ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దెలు అన్ని గ్రామాల్లో కట్టించి ఎమ్మార్పీఎస్ జెండా వల్ల జరిగిన లాభాలను ప్రతి గ్రామ గ్రామాల్లో తెలియపరుస్తూ దండోరా ఆవిర్భావం నుండి మొదలుకొని ఎన్ని పథకాలు సాధించాము జండా వలన ఏబిసిడి వర్గీకరణ సాధించిన గడ్డంలో అన్ని గ్రామాల యువతకు తెలియదు చెప్పాలని పిలిపిస్తూ నేడు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మడి వరకు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, జిల్లా ఇన్చార్జి కందిపాటి బిక్షపతి ఎమ్మార్పీఎస్ మహబూబాద్ కన్వీనర్ పోలపాక ప్రవీణ్, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమన్న హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా ఎమ్మెమ్మెస్ మహిళా అధ్యక్షురాలు కత్తుల రేణుక ఎం ఎస్ పి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎండి రజియా, మండల నాయకులు విహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మార్కెట్ల నుండి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- కేంద్రం మీద రాష్ట్రం,రాష్ట్రం మీద కేంద్రం చెప్పి తప్పించుకోవడం సరికాదు
- ముందు చూపు లేకనే ధాన్యం కొనుగోలు వేగవంతం కాలేదు
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్:-ప్రభుత్వాలకు ముందు చూపు లేకపోవడంతోనే మార్కెట్లలో ధాన్యం నిల్వ ఉంటుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. బుధవారం రోజున బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో పిఎసిఎస్ నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కు ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు కాకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అకాల వర్షాలతో మార్కెట్లో ఉన్న ధాన్యం తడిసి మొలకెత్తుతున్న పరిస్థితులు దాపురించాయని అన్నారు. ముఖ్యమంత్రి నుండి ఎమ్మెల్యే వరకు మాటలు చెబుతున్నారే తప్ప,ఆచరణలో అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టుగా కాంటావేసి మిల్లులకు,గోదాములకు పంపిస్తే ఈ సమస్య ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్లు ఎన్ని రివ్యూ మీటింగ్ లు పెట్టినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తాను చేయాల్సిన పని చేయకుండా మార్కెట్లు సందర్శించడం,బాధ్యతా రాహిత్యంగా మాట్లాడడం రైతులను మోసం చేసినట్టే అవుతుందని అన్నారు. రైస్ మిల్లులలో తయారైన బియ్యాన్ని కేంద్రం సేకరించకుండా సమస్యను జఠిలం చేసి,పైగా రైతులను ఉద్ధరిస్తున్నట్టుగా చెప్పటం సిగ్గుచేటన్నారు. కేంద్రంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా ఏది తోస్తే అది మాట్లాడడం సరైంది కాదని అన్నారు. ఈసారి ధాన్యం దిగుబడి బాగా వచ్చిందని,దాని ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పడం అవివేకం అన్నారు. వచ్చే మూడేళ్లలో మీ ప్రభుత్వం ఉన్నా,ఏ ప్రభుత్వం వచ్చినా సాగు విస్తీర్ణం పెరిగి,ధాన్యం దిగుబడి పెరుగుతుందని,అందుకు తగ్గట్టుగా ధాన్యాన్ని నిల్వ చేయడం కోసం గోదాముల నిర్మాణం చేసే విషయం మరిచిపోయి కేంద్రం మీద రాష్ట్రం,రాష్ట్రం మీద కేంద్రం మాట్లాడి తప్పించుకోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో అవసరాన్ని బట్టి గోదాములను నిర్మించాలని డిమాండ్ చేశారు. బస్తాకు రెండు కిలోలు అదనంగా తూకం వేసి రైస్ మిల్లర్లను సంతృప్తి పరిచినప్పటికీ పరిష్కారం కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. లారీ కాంట్రాక్టర్లతో ఎన్ని సమీక్షలు జరిపినా లారీల కొరత ఏర్పడుతుందని ఇది ప్రభుత్వం యొక్క చేతగానితనమే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్,నాయకులు గాడి శ్రీనివాస్,బండారు శ్రీరాములు,నిర్వాహకురాలు చింతల సంతోష,రైతులు కొండ శ్రీనాథ్ రెడ్డి,మంద యాదగిరి,మేకల అంజయ్య,చింతల అమృత,ఎదులాబాద్ మల్లేశ,మాదారం అంజయ్య,బర్ల శ్రీకాంత్,ఆకుల నరసింహ,జంగ బాలరాజు,నాశపోయిన సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ముఖచిత్రం పుస్తకం అందుకున్న గొడుగు బాల్ చందర్ ముదిరాజ్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 27**



హైదరాబాద్ జలవిహార్ లో జరిగిన ముదిరాజ్ విద్యావంతుల వేదిక లొ మాజీ తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్ రాసిన బుక్కు ఆయన ద్వారానే.నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గొడుగు బాల్ చందర్ ముదిరాజ్ బుక్కు అందుకోవడంజరిగింది.

జలవిహార్లు జరిగిన ముదిరాజ్ విద్యావంతుల వేదిక సమావేశంలో ముదిరాజులకు ఉన్న సమస్యల పైన ఉద్దేశించి పిట్టల రవీందర్ మాట్లాడుతూ ముదిరాజ్ ముఖచిత్రం ద్వారా అంకెలు దాచిన అక్షర సత్యాలను ఈరోజు పిట్టల రవీందర్ ముదిరాజు కు ఉన్న అనుభవాలతో ఒక జర్నలిజం తొ మొదలుపెట్టి ఉద్యమకారుడిగా అన్ని విషయాలను రూపుదిద్ది మత్స్యకారుల జీవిత సత్యాలను లిఖిత పూర్వకంగా ముద్రించి ముదిరాజ్ ముఖచిత్రం పుస్తక ఆవిష్కరణ ముదిరాజ్ విద్యావంతుల వేదిక లో రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్. వనపర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట బాలరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి,

## అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22**



మహబూబాబాద్ జిల్లా,లో జూన్ రెండవ తేదీన కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం కోసం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ సూచించారు, బుధవారం కలెక్టరేట్ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అన్ని విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకలలో ప్రోటోకాల్ ప్రకారం అతిథులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిపై ప్రసంగం కాపీని సిద్ధం చేయాలని, వేదిక, సీటింగ్, స్నాక్స్, సౌండ్స్, లైటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలన్నారు,ట్రాఫిక్ సమస్యలు ఇతర ఇబ్బందులు లేకుండా పోలీస్ విభాగం చర్యలు తీసుకోవాలని, వేదిక ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, త్రాగునీరు సిద్ధంగా ఉంచాలని, సానిటేషన్ చేయాలని సూచించారు,సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం కోసం ఏర్పాటు చేయాలన్నారు, ఈ సమావేశంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, సెక్షన్ సూపర్డెంట్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్
- భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్

**జన సముద్రం న్యూస్ మే 27.దేవరకొండ. జిల్లా. నల్గొండ**



భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# శ్రీ నందమూరి రామారావు 103 వ జయంతి సంబరాల సాంస్కృతిక కార్యక్రమాల్లో.. కూచిపూడి నృత్యం ప్రదర్శించిన లిఖిత రెడ్డి...





**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 27**

ఆశ్చర్యపరిచి అంబరపర్చిన అభినయంతో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం చేసిన విద్యార్థి లిఖితారెడ్డిని అభినందించిన... ముఖ్య అతిథులు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:-

ఆర్.కె కళ సంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వ వ్యాఖ్యాత శ్రీ నందమూరి తారకరామరావు 103 వ జయంతి సంబరాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ఉమ్మడి రాష్ట్రం నుండి కూచిపూడి భరతనాట్యం తదితర సాంప్రదాయాల ఉలికి పడే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన జెఎస్ డాన్స్ స్టూడియోలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని లిఖితారెడ్డి. కూచిపూడి నృత్యం అందర్నీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించింది. ప్రదర్శించిన చిన్నారికి జ్ఞాపకతో పాటు మెడల్ తో పాటు సర్టిఫికెట్ ముఖ్య అతిథులు అందజేశారు. చిన్నారికి మంచి భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులను అభినందించారు అదేవిధంగా నృత్యం నేర్పిన గురువు శేఖర్ ప్రపంచ అవార్డు గ్రహీత ను ఈ సందర్భంగా అభినందించారు.

# ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

## సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

**వెల్దండ,మే,28(జనసముద్రం న్యూస్)**



భక్తికి,త్యాగానికి,సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పేర్కొన్నారు,బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు,దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**జనసముద్రం న్యూస్ మే:27 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**




ఉబ్బనపల్లి ప్రసాద్ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు వారి యొక్క కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆహ్లాదకరంగా సంతోషంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది అదేవిధంగా ఈద్గా మసీదులకు వెళ్ళు మార్గాలలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయాలు కలుగకుండా చర్యలు తీసుకున్నారని శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు పోలీస్ శాఖ చేశారని తెలియజేశారు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ వారికి తెలపాలని లేదా డయల్ 100 ను సంప్రదించవలసిందిగా ప్రజలకు పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుందని పండుగ వాతావరణం లో అందరూ సహకరించాలని ఆయన అన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజల ఆస్తి

- ఒక్కరికి ఇబ్బంది కలిగిన సహించేది లేదు
- విద్యా ,వైద్య అభివృద్ధే రేవంత్ సర్కార్ లక్ష్యం.
- జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్.
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందికి వార్నింగ్.
- రోగులకు వైద్య సేవలు చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 27**





మహబూబాబాద్
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి.. ఇది ప్రజల ఆస్తి అని ఇందులో పని చేసే ప్రతి వైద్యుడు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని ఎమ్మెల్యే మురళి నాయక్ వైద్య సిబ్బందికి హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పలు వార్డులలో పర్యటించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై అరాతీశారు... ఈ సందర్భంగా పలువురు రోగులు వైద్యులు సమయానికి రావడం లేదని పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.. దీనికి ఆయన స్పందిస్తూ వైద్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బంది కలిగితే చర్యలు తప్పవన్నారు.. లక్షల రూపాయలు జీతాలను ప్రజలు చెల్లిస్తున్న పన్ను ద్వారా తీసుకుంటు ఎందుకు ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మందలించారు.
గత పదేళ్లలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడిందని దీంతో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యారని వైద్యం అందక ప్రభుత్వ దవఖానలో సరైన మెరుగైన సౌకర్యాలు లేక నానాఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.. గత 10 ఏళ్లలో పేద ప్రజలకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్య, వైద్య రంగానికి రేవంత్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.. దీనిలో భాగంగానే మానుకోట జిల్లాలో 300 పడకల ఆసుపత్రి, డైలసి సెంటర్, మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ఇలా ఎన్నో రకాల వైద్యసాదుపాయాల కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు ఇకనుండి ప్రభుత్వ ఆసుపత్రి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.. దీంతోపాటుగా స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల అటెండెన్స్ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీనిపై ఎమ్మెల్యే నర్సింగ్ స్టాఫ్ ను నిలదీశారు.. పేద ప్రజల రోగులపై అలసత్వం వహించిన నిర్లక్ష్యం వహించిన ఉద్యోగాలు పోతాయని ఆయన అన్నారు.. స్వయంగా ఎమ్మెల్యే మెడలో స్టెతస్కోప్ వేసుకొని పలువురికి వైద్య సేవ నిర్వహించారు. ఇదిలా ఉండగా పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మురళీనాయక్ పలుమార్లు జిల్లా ఆస్పత్రినీ ఆకస్మిక తనిఖీ చేయడం వైద్యులు హెచ్చరించడం చూసిన స్థానికులు, ప్రజలు ఎమ్మెల్యే తీరుపై ప్రశంసిస్తున్నారు..

# రైతులపై అన్యాయం తక్షణమే ఆపాలి - ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

- --రైతుల నుండి క్వింటాకు రూ.50 వసూలుపై తీవ్ర ఆగ్రహం
- --బస్తాకు 2 కిలోలు ౦ రైస్ మిల్లు వద్ద 2 కిలోల కోతపై ఆందోళన
- --రైతులకు భారీ నష్టం కలిగిస్తున్న అక్రమ కోతలు
- --50 రోజులుగా వరి కోసి దాన్యం కల్లాల వద్ద పోసి ఎదురుచూస్తున్నారు
- --కొంతమంది రైతులు ఏమి చేయలేక దళారులకు 1500 రూపాయలకు అమ్ముకోవాల్సిన దుస్థితి



మేడ్చల్ మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.వర్షాకాలం కారణంగా ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్ద అవుతుండటం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు ధాన్యాన్ని తరలించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రైతుల నుండి క్వింటాకు రూ.50 వరకు అన్యాయంగా వసూలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు.అంతేకాకుండా 40 కిలోల బస్తాకు ఇక్కడ 2 కిలోలు,రైస్ మిల్లు వద్ద మరో 2 కిలోలు కోత విధించడం రైతుకు భారీ నష్టం కలిగించే దుర్మార్గపు చర్య అని ఆయన మండిపడ్డారు.ఇలాంటి అక్రమ కోతలు రైతుల జీవనాధారంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని,ప్రభుత్వం వెంటనే దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటకు న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమని,ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత తీసుకురావాలని ఆయన కోరారు.ఇప్పటికీ రైతులు 50 రోజులుగా వరికొసి ధాన్యం కలాల వద్ద పోసి ఎదురుచూస్తున్నారు కానీ,కొంతమంది రైతులు ఏమి చేయలేక దళారులకు 1500 రూపాయల కూడా అమ్ముకుంటున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వెంటనే తరలించి చెల్లింపులు వేగంగా చేయాలని అధికారులను హెచ్చరించారు.రైతు సంక్షేమం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కప్పర్గల కరుణాకర్,మాజీ సర్పంచ్ బట్టే శంకర్,సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ధర్మారెడ్డి,బిజెపి ఘట్కేసర్ మండల్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం,సంకు మల్లేష్,గట్టుపల్లి మల్లేష్ ముదిరాజ్,పూస వెంకటేష్,ఎర్రోళ్ల మురళి,తోటకూరి శ్రీను,బద్దం నాగరాజు,గట్టుపల్లి అనిల్,మహేష్,సాల్వేర్ పాండు,గట్టుపల్లి రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు4 రాష్ట్రాల నుండి వైద్య సేవల కోసంవస్తున్న రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వైద్య సేవలు అందించండి.

- వైద్య సిబ్బందికి సూచించిన ఐటీడీఏ పీవో రాహుల్.

**జన సముద్రం న్యూస్ మే 27బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**





నాలుగు రాష్ట్రాల అనుసంధానంగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు వైద్యశాఖ అధికారులతో కలిసి భద్రాచలం ఏరియా ఆసుపత్రి పనితీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పేరు ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి ఈమధ్య చాలా వరకు కంప్లైంట్ లు వస్తున్నాయని ఇకముందు ఎటువంటి కంప్లైంట్ లు రాకుండా డాక్టర్లు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని, అలాగే ఆసుపత్రిలో డెలివరీ అయిన వారి దగ్గర డబ్బులు అడుగుతున్నట్లు, ప్రైవేట్ లో పనిచేసే వారిని ఓపిలో కూర్చో పెట్టి పనులు చేయిస్తున్నట్లు అలాగే బయట నుండి వచ్చిన నర్సులు అక్కడ ఉన్న సిబ్బందికి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, నా దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రస్తుతం ఏరియా ఆసుపత్రికి మెటీరియల్ కొనుగోలుకు 35 లక్షల రూపాయలు పీహెచ్ లకు 10 లక్షల రూపాయలు త్వరలో మంజూరు అవుతున్నందున కావాల్సిన మెటీరియల్ తీసుకొని పేషెంట్లకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలని, డాక్టర్లు సిబ్బంది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తప్పనిసరిగా విధులలో ఉండాలని, విధులు అయిపోయిన తర్వాత ఏమైనా ఎమర్జెన్సీ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించాలని, విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చాలా మంచి పేరు ఉందని ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీలు కూడా ఆసుపత్రి పై నమ్మకముతో ఇక్కడే డెలివరీలు చేయించారని అటువంటి పేరు ఉన్న ఆసుపత్రికి సిబ్బంది నిర్లక్ష్యం వలన చెడ్డ పేరు వచ్చే సూచనలు ఉన్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, డాక్టర్లు స్టాఫ్ నర్సులు మీరు చేసే పని ప్రతిదీ రికార్డులో నమోదు చేయాలని, డాక్టర్లు పేషెంట్లను చూసి వెళ్లిపోయిన తర్వాత పేషంట్లతో ప్రేమగా వ్యవహరించాలని మరియు పేషెంట్లకు వారికి ఉన్న జబ్బుకు గురించి కౌన్సిలింగ్ ఇచ్చి సలహాలు సూచనలు అందించాలని అన్నారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం మెయింటైన్ చేయాలని అన్నారు. అలాగే శానిటేషన్ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పనిసరిగా పేషెంట్లకు పేషెంట్లతోపాటు వచ్చిన అటెండర్ లకు ఆసుపత్రి మెనూ ప్రకారం అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు మొదలుకొని కింది స్థాయి సిబ్బంది వరకు సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో సైదులు, డి సి హెచ్ రవిబాబు, ఆర్ ఎం ఓ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్లు, హెడ్ నర్స్, జి ఎన్ ఎమ్ స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నవీన్..

- సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి.
- మహేశ్వరం మండల నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునగపాటి నవీన్..

**మహేశ్వరం, మే 27, జనసముద్రం న్యూస్:**



మహేశ్వరం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం అమీర్ పేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మునగపాటి నవీన్ ను మెజారిటీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎన్ డి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా నాగారం సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్ లను ఎన్నుక్కున్నారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మునగపాటి నవీన్ మాట్లాడుతూ.. మండల సర్పంచులను సమన్వయంతో ముందుకు నడిపి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో సర్పంచుల హక్కుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునగపాటి నవీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోతుల మల్లమ్మ, బండారి లింగం ముదిరాజ్, ఎర్ర శంకరయ్య, జ్యోతి కుమార్, సభావత్ మంజుల చత్రు నాయక్, జగదీష్ కుమార్, బక్కని లక్ష్మమ్మ, సుజాత మోతిలాల్ నాయక్, జిన్నేపల్లి పద్మకృష్ణ, కాట్రావత్ బామిని దేవులా నాయక్, జయమ్మ కృష్ణయ్య, కృష్ణవేణి శ్రీనివాస్, ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, ఏరువా లిల్లీ మేరీ స్లీవారెడ్డి సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు థామస్ రెడ్డి, ఉప సర్పంచ్ జోరల రమేష్, కటికల మహేందర్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి.

- గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్.

**మహేశ్వరం మే 27, జనసముద్రం న్యూస్:**



బాల్య వివాహాలను అరికట్టాలని గంగారం గ్రామ సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గంగారం గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలకు 18 సంవత్సరాలు, బాలలకు 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాత వివాహాలు జరిపించాలని ఆయన సూచించారు. మైనర్ బాల,బాలికలకు పెళ్లిళ్లు చేయడం చట్టవిరోధమని ఆయన పేర్కొన్నారు. మైనర్లకు పెళ్లిళ్లు జరిపిస్తే రెండు సంవత్సరాల కారాగర శిక్ష 1 లక్ష రూపాయల వరకు జరిమానా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు రవి, మోహన్, ధర్మ, గోపి, శ్రీనివాస్ సెక్రెటరీ నవీన్ యాదవ్ అంగన్ వాడి టీచర్ రూప, సూపర్ వైజర్ వేదావతి తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 27**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో నెహ్రూ వర్ధంతి సందర్భంగా వారి యొక్క విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్
జవహర్లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి. 1947 నుండి 1964 వరకు దేశాన్ని పాలించిన ఆయన, ఆధునిక భారతదేశ నిర్మాణానికి, శాస్త్రీయ పురోగతికి, విదేశాంగ విధానాలకు బలమైన పునాదులు వేశారు. పిల్లలంటే ఆయనకు ఎంతో ఇష్టం. అందుకే ఆయన జయంతి నవంబర్ 14 ని బాలల దినోత్సవం"గా జరుపుకుంటారుభారతదేశాన్ని ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి "పంచవర్ష ప్రణాళికల"కు శ్రీకారం చుట్టారు
ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గూగుల్ జ్యోతి రమేష్ నాయక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పలు వార్డుల కౌన్సిలర్లు మహమ్మద్ ఖలీల్, బొడ రవి సాల్వాయి దిలీప్ అదేవిధంగా ఎడ్ల రమేష్ నరసింహ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పట్టణ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పెంకు కార్మికుల వేతనాల పెంపుదలకై పోరాడుదాం!

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా.
- తెలంగాణ టైల్ వర్కర్స్ రాష్ట్ర జనరల్ బాడీ సభ విజయవంతం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 27**



మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం కొత్తపేట, గ్రామంలో పెంకు కార్మికుల సమస్యల పరిష్కారం, వేతనాల పెంపుదల కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కొత్తపేటలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం వై బాబుల శ్రీను, బుగ్గ రవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగ కార్మికులు కోట్ల సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి తగిన వేతనాలు, సంక్షేమ సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెంకు కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నప్పటికీ సరైన వేతనాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. పెంకు కార్మికుల వేతనాలు పెంచే వరకు ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎస్.కె మదర్, రామ్ సింగులు అవినీతి, అక్రమాలకు పాల్పడిన కారణంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నుంచి తొలగించామని, వారికి ఐఎఫ్టియూతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.
నూతన కార్యవర్గం ఎన్నిక
తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వై బాబుల శ్రీను, కార్యదర్శిగా నెల్లూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎస్.కె పాషా, ఎన్ కోటయ్య, సహాయ కార్యదర్శులుగా పి సాంబయ్య, బుగ్గ రవి, కోశాధికారిగా వంగూరి వెంకన్నతో పాటు మరో 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందమే నా ఆనందం

- ప్రతి రైతు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటాం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



వలిగొండ మండల పరిధిలోని ఈదులగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో మాట్లాడి వారికి ధైర్యం ఇచ్చారు.రైతుల కళ్ళల్లో ఆనందమే నా ఆనందమని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బంది కలగ కూడదని,ప్రతి ధాన్యం గింజ కొంటామని,ఈసారి కొంత పంట దిగుబడి ఎక్కువ రావడం వలన రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత,లారీల కొరత వలన కొంత ఇబ్బంది కలిగిన,ప్రతి రైతు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటామని భువనగిరి ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,వలిగొండ తహసిల్దార్ దశరథ్,వలిగొండ ఎస్సై యుగంధర్,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,వివిధ ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం





- జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 27**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు

# అటవీ, రెవెన్యూ సమస్యలపై నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు శ్రీతెల్లం వెంకటరావు శ్రీపాయం.వెంకటేశ్వర్లు

**జనసముద్రం న్యూస్ మే 27 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ), భద్రాచలం నిర్వహించిన అటవీ ఒ రెవెన్యూ సమస్యల సమగ్ర సమీక్ష సమావేశం లో లిభద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన భూ హక్కుల సమస్యలు, పోడు భూముల అంశాలు, సాగుభూముల పట్టాలు, అటవీ భూముల పరిరక్షణ, రెవెన్యూ రికార్డుల సవరణ, భూ వివాదాలు మరియు గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.

గిరిజన ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని లిఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు సూచించారు. ప్రజలకు న్యాయం జరిగే విధంగా పారదర్శకంగా వ్యవహరించి



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అదేవిధంగా గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని లిఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సూచించారు

గ్రామాల్లో రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు మరియు ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు.



గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు , ఐటిడిఎ పీవో రాహుల్, కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్,లి రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ధర్మరాజు పట్టాభిషేకానికి కన్నుల పండుగ గా శోభయాత్ర

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 27**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ నుండి 28 వతేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం నిర్వహించబడుతుంది

శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీ ధర్మరాజు పట్టాభిషేకం గురువారం మధ్యాహ్నం 12:35 నిమిషములకు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట శ్రీ మార్కండేయ మందిరం నుండి సత్సంగ సదనం వరకు భక్తులు భక్తిశ్రద్ధలతో హరే రామ నామస్మరణ చేస్తూ నృత్యాలు చేస్తూ డిజేయో భక్తి పాటలతో శోభయాత్ర సాగింది

ఘనంగా జరిగింది, మహాభారత జ్ఞాన యజ్ఞం ను



ఎంపీడీవో సత్తయ్య బుధవారం సందర్శించగా సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి నగుబోత్ శ్రీనివాస్ గుప్తా, గంప నాగేంద్ర గుప్తా, రామ్ రెడ్డి సార్ ద్యాప దేవయ్య యాదవ్ లు శాలువా కప్పి సన్మానించి

హారేరామ హారే రామ న్నామస్మరణ జ్ఞాపికలను అందజేశారు,



శోభాయాత్రలో శ్రీ వేణుగోపాల్ స్వామి గోదా గోష్టి భక్త బృందం, గ్రామానికి చెందిన మహిళా భక్తులు సత్సంగ సధనం ప్రతినిధులు బండారి బాల్ రెడ్డి

గోషిక దాసు, గన్న పద్మారెడ్డి గుండారం రవీందర్రావు పోతు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలి

**●బాధితులు మరియు వివిధ రాజకీయ పార్టీల ధర్నా**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి పట్టణంలోని నల్గొండ చౌరస్తాకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజున మధ్యాహ్నం సమయంలో విచ్చేసి రోడ్డు విస్తరణకు కొబ్బరికాయ కొట్టి,జెసిబి తీసుకొని వచ్చి ఇండ్లను దగ్గర ఉండి కూలగొట్టడం మొదలుపెట్టడం జరిగింది.కానీ బాధితులకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా మరియు నోటీసులు ఇవ్వకుండా వారికి న్యాయం చేయకుండా వారితో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఇష్టారాజ్యంగా పనిని మొదలు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షం నాయకులు బుధవారం రోజున బాధితులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా నిలవడం జరిగింది.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 3




గంటలకు మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని బాధిత కుటుంబాలు మున్సిపల్ ఆఫీస్ దగ్గర అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన తెలుపుతు బాధిత కుటుంబాలకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తారో తెలిపిన తర్వాత గతంలో కూడా భువనగిరి పట్టణంలో అనేక రోడ్డు వెడల్పు కార్యక్రమాలు జరిగాయి.కానీ బాధిత కుటుంబాలను ఒప్పించి,అఖిలపక్ష మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం వారికి నోటీసులు ఇచ్చిన తర్వాత రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయడం



జరిగింది.అదేవిధంగా ఇప్పుడు కూడా వారికి న్యాయం చేసుకుంటూ చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ ఉండగా కాంగ్రెస్ కౌన్సిలర్ల భర్తలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తూ పోలీసుల సహాయంతో బాధిత మహిళలను నెట్టుకుంటూ మున్సిపల్ కార్యాలయంలోనికి వెళ్లడం జరిగింది.పోలీసులు కూడా బాధిత కుటుంబాలను మరియు అఖిలపక్ష నాయకులను అక్కడ నుంచి వెళ్ళగొట్టి సమావేశం జరిపారు.

# కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**●జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 27**

తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.

ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన



బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు.

తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, తదితరులు ఉన్నారు

# ఆర్టీసీ బస్సు చక్రాలతో సాగిన ప్రజా రవాణా జీవితం

జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 27 మే

ఆర్టీసీ బస్సు చక్రాలతో సాగిన ప్రజా రవాణా జీవితం 12-01-1989 నుండి 31-05-2026 వరకు

రాణిగంజ్ డిపో లో ఏ డి సి 'జి. కిష్టయ్య సార్ గారికి ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు.

టీజీఎస్ ఆర్టీసీ 12-01-1989 లో నియామకం - ౨+ూ=ుజలో 2026 మే 31న పదవీ విరమణ

స్నేహశీలి...

శాంతికి ప్రతిరూపం....

సహనానికి ప్రతిబింబం... జి. కిష్టయ్య సార్ గారుని

డ్యూటీ చార్ట్ బుకింగ్ పై మరియు చాట్ కంట్రోల్ గాను మా డిపో ఉద్యోగస్తులతో ప్రేమగ ఆప్యాయతతో పలరిస్తు. తన విధిని దైవంగా భావించి సుమారు నాలుగు దశాబ్దాలుగా సాగిన సుదీర్ఘ, మీ త్యాగమయ ఆర్టీసీ ప్రయాణం నేటితో ముగుస్తుంది. (31 మే 2026) మా ఉద్యోగుల తరపున నిండు




నూరేళ్లు ఆయూఆరోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.

మంచి మనస్సుగల జి. కిష్టయ్య సార్ గారికి పదవి విరమణ శు భాకాంక్షలు

ఇట్లు

మీ సహోఉద్యోగి

మొహమ్మద్ రషీద్

డ్రైవర్ ఎం శీను

కండక్టర్

రాణిగంజ్ డిపో

# కష్టకాలంలో సహపాఠికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**దండేపల్లి జెడ్పీహెచ్ఎస్ 2001-02 ఆర్థిక సహాయం**

**స్నేహబంధానికి నిదర్శనంగా రూ.10 వేల సహాయం**



**ఎల్కతుర్తి, మే 27 (జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో పాత స్నేహబంధం మరోసారి మానవత్వాన్ని చాటింది.దండేపల్లి జెడ్పీహెచ్ఎస్ 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ సహపాఠి కొలిపాక కవిత కుటుంబానికి అండగా నిలిచి స్నేహానికి అసలైన అర్థం చూపించారు. ఇటీవల కవిత భర్త అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న సహపాఠులు అందరూ ఒక్కటై ఆమెకు ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గ్రూప్‌గా ఏర్పడి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కష్టసమయంలో నీకు మేమున్నాం" అనే భరోసాను ఇవ్వడమే తమ లక్ష్యమని స్నేహితులు తెలిపారు. సహాయం అందించిన సమయంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది.చిన్ననాటి అనుబంధం ఇప్పటికీ అదే ఆత్మీయతతో కొనసాగుతుండటం గ్రామస్తులను కదిలించింది.ఈ సహాయ కార్యక్రమంలో పప్పుల గంగాధర్, కొలిపాక కృష్ణమూర్తి, మరుపాక కుమార్‌తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అందరూ ఇదే సహకారం అందించాలని కోరారు.కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పలువురు అభిప్రాయపడగా, కొలిపాక కవిత కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని గ్రామస్తులు ప్రార్థించారు.

# ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

**ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుందాం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జ్ బాణోతు.హరిప్రియ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 27**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీమతి బాణోత్.హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జ్ బాణోత్.హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.త్యాగానికి ప్రత్యేకగా బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని గుర్తు చేశారు. త్యాగం అనురాగం దాన గుణాలను పెంపొందించే పండుగ బక్రీద్ పండుగ అని, నిస్వార్థమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాప్తి చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని బక్రీద్ పండుగ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని మరిచిపోవాలని తెలియజేస్తూ ఎక్కడ ఇలాంటి రాగద్వేషాలకు తావు లేకుండా శాంతి సామరస్యాలతో జీవించాలని ఈ యొక్క పండుగ సందేశం చాటి చెబుతుందని అన్నారు

# మాజీ సిం విజయన్ ఇంటివద్ద ఉద్రిక్తత

**ఇడి అధికారుల కారుపై రాళ్లదాడి**

**దాడిలో ధ్వంసం అయిన కారు అద్దాలు**

**అధికారులకు తృటిలో తప్పిన ప్రమాదం**

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించిన పినరయి మద్దతుదారులు.. ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఈడీ అధికారులపై దాడికి పాల్పడ్డారు. వారి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు, కేంద్ర బలగాలు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సమయంలో వాహనంలో మహిళా అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఆందోళనకారులను సీపీఎం కార్యకర్తలుగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనను ఈడీ తీవ్రంగా పరిగణించింది. ఆందోళనకారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరువనంతపురంలోని థంపనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలావుంటే కేరళం మాజీ సీఎం పినరయి విజయ్ నివాసంలో ఈడి రెయిడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఆయన మద్దతుదారులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. బుధవారం తిరువనంతపురంలో సోదాల అనంతరం తిరిగి వెళుతున్న ఈడీ అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు రాళ్లతో వాహనంపై దాడి చేయడంతో కారు అద్దాలు దెబ్బతిన్నాయి. ఈడీ రాక నేపథ్యంలో పినరయి విజయన్ నివాసానికి ఆయన మద్దతుదారులు భారీగా చేరుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈడీ అధికారుల వాహనాన్ని అక్కడి నుంచి పంపించేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలని ఈడి దాడులు నిర్వహిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రిటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్)కేసులో మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసాలతో సహా కేరళంలోని 10 ప్రాంగణాల్లో ఈడి సోదాలు నిర్వహిస్తోంది. తిరువనంతపురంలోని మాజీ సీఎం విజయన్ ప్రస్తుత నివాసంతో పాటు ఆయన స్వస్థలమైన కన్నూర్‌లోని మరో ప్రాంగణం, మాజీ సీఎం విజయన్ అల్లుడు, మాజీ మంత్రి మొహమ్మద్ రియాజ్‌కు చెందిన నివాసంలో (కోజికోడ్) కూడా ఈడీ రెయిడ్స్ నిర్వహించింది. సోదాల సమయంలో మాజీ సీఎం, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉండగా బయట మద్దతుదారులు నిరసనలకు తెరతీశారు. సెక్యూరిటీ సిబ్బందిపై కొందరు దాడికి దిగే ప్రయత్నం చేయడంతో పార్టీ సీనియర్ నేతలు వారిని అడ్డుకుని శాంతింపజేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాజీ సీఎం విజయన్ కూతురు వీణా విజయన్‌కు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ నుంచి ఎలాంటి సేవలు పొందకుండానే సీఎంఆర్ఎల్ డబ్బులు చెల్లించిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ రెయిడ్స్ నిర్వహించింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కూడా రంగంలోకి దిగింది. మొత్తం రూ.2.7 కోట్లు సీఎంఆర్ఎల్ నుంచి ఎక్సాలాజిక్‌కు అందినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐటీ సర్వీసులు, కన్సల్టెన్సీ సేవల మాటున ఈ చెల్లింపులు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈడీ కేసును కొట్టేయాలంటూ సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు ఇటీవలే తోసిపుచ్చింది. మరోవైపు, ఈ ఆరోపణలను మాజీ సీఎం విజయన్ గతంలోనే కొట్టిపారేశారు. తమ ఇమేజీని దెబ్బతీసే లక్ష్యంగా ఈ ఆరోపణలు పుట్టుకొచ్చాయని చెప్పారు.

# అన్నదాతలను అగం చేస్తున్న అకాల వర్షం..





**- ఒకవైపు లారీల కొరత....**
**- మరోవైపు వర్షంతో బాధ....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మే27( జన సముద్రం న్యూస్ ):-
రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి అరిగోష పడుతున్నారు. ఒకవైపు రైతులను వెంటాడుతున్న అకాల వర్షం, మరోవైపు లారీల కొరత, మరోవైపు వర్షం బాధ, ఏ క్షణాన ఏం జరుగునో తెలియని పరిస్థితి రైతులకు తప్పని తిప్పలు. అన్నమొ రామచంద్రా అంటూ అన్నదాతలు హరిగోశ పడుతున్నారు. కొల్చారం మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి అన్నదాత పండించిన పంట తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రంలో కాంట చేసిన సంచులు, రాసి కుప్పల చెట్టు నీళ్లు చేరడంతో రైతులకు ఎటు తోచని పరిస్థితి నెలకొంది. ఏం పాపం చేసాం దేవుడా పంట పండించడమే పాపమా అంటూ రైతులు వారి బాధను వెళ్ళబోసుకున్నారు. అధికారులకు వస్తున్నారు పోతున్నారు, ఏం సారు లారీలు ఎప్పుడు వస్తాయంటే రేపు తప్పకుండా పంపిస్తామని చెప్పి వారి సమయాన్ని వృధా చేయకుండా అలా వెళ్ళిపోతున్నారని రైతులు వాపోతున్నారు. మండలంలోని రాత్రి కురిసిన వర్షానికి కొల్చారం, రంగంపేట, సంగాయిపేట, తుక్కాపూర్, కోనాపూర్, వై మాందాపూర్, వరిగుంతం, చిన్నగనాపూర్, గ్రామాలలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఇప్పటికైనా జిల్లా పోరా సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ యజమానులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# లారీల కోసం రోడ్డెక్కిన రైతన్నలు.





మెదక్ జిల్లా, ప్రతినిధి,మే 27( జనసముద్రం న్యూస్):-
లారీలు రాక కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం నిలిచిపోయిందని రైతులు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. బుధవారం కొల్చారం మండలం చిన్నగఘపురం గ్రామానికి చెందిన రైతులు ఆందోళనకు దిగారు. 25 రోజులుగా కొనుగోలు కేంద్రంలో వడ్లు నిలిచిపోవడంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి తూకం వేసిన వడ్లుఅలాగే ఉండిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళనకు దిగారు. నెల రోజులుగా కొనుగోలు కేంద్రంలోని వడ్లు తూకం వేసి ఉండడంతో తరుగు పేరిట రైతులకు నష్టం జరగడంతో పాటు, వర్షంతో మరోపక్క గుండెలుఅదురుతున్నాయంటూ ఆందోళనకు దిగారు. ఆరుగాలం కష్టపడి అప్పు తెచ్చి పండించిన పంట అకాల వర్షంతో తడిసి ముద్దైతే కళ్ళల్లో నుండి నీరు కాదు రక్తపు నీరు వస్తుందని రైతులు తమ బాధను చెప్పుకున్నారు. ప్రభుత్వం వెంటనే మరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లారీలను పంపించాలని రైతులు డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా వర్షాలు పడుతుండడంతో వర్షాకాలం సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి కాబట్టి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వెంటనే లారీల్లో తరలించి రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే రైతులే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, సొసైటీ పాలకవర్గం సభ్యులు, చిన్న ఘనపూర్ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావం తర్వాతనే పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత వచ్చింది : మురళీమోహన్





జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, మే 27;
పసుపు పండుగ మహానాడు సందర్భంగా కారంపూడి పట్టణం మరియు ఒప్పిచర్ల గ్రామాలలో బుధవారం డిజిటల్ పద్ధతి లో జరిగిన మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు తాడిశెట్టి మురళీమోహన్, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం తర్వాతనే పేద బడుగు బలహీన వర్గాల కు రాజకీయ ప్రాధాన్యత వచ్చింది అన్నారు. అన్న నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి అని అన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పని చేస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కారంపూడి మండలంలో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా పని చేయాలని కోరారు. మహానాడు ను పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేసిన నాయకులను ఆయన అభినందించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పంగులూరి అంజయ్య, ఎంపీపీ బోల్నెడి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్,క్లస్టర్ ఇంచార్జీలు కొదాటి ప్రభాకర్,చిరుమామిళ్ళ శ్రీనివాసరావు, చప్పిడి రాము,మునుగోటి సత్యం, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జాని,బొమ్మిన శేషగిరి, కాటంరెడ్డి నాగలక్ష్మి, నాగరపు రామకృష్ణ, పవన్, లక్ష్మయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లిలో ఈనెల 29దగా డీఎస్సీ నిరసన కార్యక్రమం



జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 27:-
వైసీపీ బాస్ వై. స్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన "దగా డీఎస్సీ"కి వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ అభి వర్షిత్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా మదనపల్లె కేంద్రంగా ఈ భారీ నిరసన కార్యక్రమం ఈ నెల 29వ తేదీ (శుక్రవారం) ఉదయం 9:30 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని ఆరోపిస్తూ చేపట్టనున్న ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ నాయకులు, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పోరాటాన్ని జయప్రదం చేయాలని అభి వర్షిత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అనంతగిరి మండల ప్రజలు గ్యాస్ కోసం ఇబ్బంది పడవద్దు ఎస్.కోట లక్ష్మీ గ్యాస్ అందుబాటులో ఉంది

## జనసేన కార్యదర్శి సాగర మధు భరోసా



అనంతగిరి మే: 28 జనసముద్రం
అనంతగిరి మండల ప్రజలు గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎస్.కోట లక్ష్మీ గ్యాస్ ద్వారా వినియోగదారులకు సమృద్ధిగా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని జనసేన పార్టీ కార్యదర్శి సాగర మధు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇటీవల గ్యాస్ సరఫరాపై వ్యక్తం చేసిన సందేహాలకు స్పందిస్తూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.
ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ముఖ్యమైన సేవలను సమర్థవంతంగా అందించే దిశగా కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవసరమైన గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్యాస్ కొరత ఉందనే అపోహలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.
ఈ సందర్భంగా సాగర మధు మాట్లాడుతూ, "మా కూటమి ప్రభుత్వంలో గ్యాస్‌కు ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రతి కుటుంబానికి సమయానికి గ్యాస్ అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. వారానికి ఒకసారి మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ స్వయంగా గ్యాస్ సరఫరా వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తూ అధికారులకు తగిన సూచనలు చేస్తున్నారు" అని తెలిపారు.
అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా వినియోగదారులు ఇబ్బంది పడకుండా ఎస్.కోట లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా సరిపడా నిల్వలు ఉంచినట్లు చెప్పారు. ప్రజలు ముందస్తుగా బుకింగ్ చేసుకుంటే వేగంగా సరఫరా జరుగుతుందని, ఎవరైనా మధ్యవర్తుల మాటలు నమ్మి భయపడాల్సిన అవసరం లేదన్నారు.
అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామానికి గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా డోర్ డెలివరీ సేవలను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, గ్యాస్ కొరతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని జనసేన కార్యదర్శి సాగర మధు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# 80 ఏళ్ల కష్టానికి ముగింపు...

## స్మశాన వాటిక దారి సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన దొడ్డిగర్ల సువర్ణ రాజు.





జన సముద్రం న్యూస్
ఏలూరు జిల్లా మే 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.
గోపాలపురం నియోజకవర్గం పరిధిలోని పి. కన్నాపురం గ్రామంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న దళితుల స్మశాన వాటిక దారి సమస్యకు కూటమి నాయకుల సమన్వయం, నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల కాలంలో అనేక ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాని ఈ సమస్య, సువర్ణ రాజు ప్రత్యేక కృషితో సుసాధ్యమైంది.దళితులు తమ స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గత ఏడాది కాలంగా గ్రామ జనసేన నాయకులు, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజుకి విన్నవించగా, ఆయన సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సమస్యను పరిష్కరించేందుకు సువర్ణ రాజు గ్రామ జనసేన అధ్యక్షులు, గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో చర్చలు జరిపారు. ఈ క్రమంలో రైతులు నాగేశ్వరరావు, వెంకట్రావు దాతృత్వంతో ముందుకు వచ్చి, స్మశాన వాటిక కోసం 3మీటర్ల దారిని ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ ప్రక్రియలో గ్రామ సెక్రెటరీ, సర్వేయర్, విఆర్ఓలు పాల్గొని దారిని సర్వే చేసి అధికారికంగా మార్గాన్ని సుగమం చేశారు.ఈ సమస్య పరిష్కారం పట్ల గ్రామస్తులు, దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. దశాబ్దాలుగా పరిష్కారం కాని ఈ సమస్యను తన చొరవతో పరిష్కరించిన సువర్ణ రాజుకి, సహకరించిన రైతులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాస్, జనసేన మండల ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి, గ్రామ అధ్యక్షులు అంబటి పండు, టిడిపి నాయకులు రమేష్ బాబు, శివ, బిజెపి మండల అధ్యక్షులు వీర్రాజు, నాయకులు సుబ్బారావు, దొరబాబు, స్థానిక దళిత నాయకులు లాజరు, బాబురావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత వర్గాలతో పాటు గ్రామస్తులు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కూటమి నాయకుల సమన్వయం వల్లే ఎన్నో ఏళ్ల సమస్య తీరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 62వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ



జనసముద్రం న్యూస్ మే:27
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రతినిధి:
ఉబ్బనపల్లి ప్రసాద్ భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ కార్పొరేషన్ పరిధి లో ఘనంగా నివాళులు అర్పించారు జవహర్లాల్ నెహ్రూ 1964 మే 27న కన్నుమూశారు 62 వర్ధంతి కార్యక్రమాన్ని సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 22వ డివిజన్ సిరిపురం గ్రామంలో జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముందుగా చింతలపూడి రాజశేఖర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ తొలి ప్రధానిగా ఎన్నో సేవలు చేసి ప్రజలకు సేవలు అందించారని ఆర్థికపరంగా అలాగే వ్యవసాయ వ్యాపార పలు రంగాలకు ఎన్నో విధాలుగా దేశ నిర్మాణంలో ఆధునిక భారతదేశ అభివృద్ధికి సేవలను చేశారని గుర్తు చేసుకున్నారు మే 27వ తేదీన భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి జరుపుకుంటున్నామని 1964 మే 27న ఆయన న్యూఢిల్లీలో తుదిశ్వాస విడిచారు అన్నారు స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి దేశ నిర్మాణంలో ఆధునిక భారతదేశ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏటా ఈ రోజున దేశవ్యాప్తంగా వారికి నివాళి అర్పిస్తూ వారిని గుర్తు చేసుకోవడం మన బాధ్యత అన్నారు నెహ్రూ రాజకీయ ప్రస్థానం స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన అందించిన విశేష సేవలు చిరస్మరణీయం అని పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో మండే వీర హనుమంతరావు పైడా ప్రసాద్ గురజాల సీతయ్య మడిపల్లి శ్రీనివాస్ షేక్ మౌలా సాహెబ్ షేక్ హబీబ్ షేక్ అజ్మత్ పాషా ఉబ్బనపల్లి ప్రసాద్ నాగార్జున శ్రీనివాస్ చిట్లూరి సుధీర్ కుమార్ బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# పసుపు పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని.



**-స్త్రీ శక్తి పథకంతో మహిళలకు పెద్ద పీట వేసి పాలన సాగిస్తోంది కూటమి ప్రభుత్వం.**
**-యుగపురుషుడికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే, తెలుగు తమ్ముళ్లు.**
**- రేపటి రోజున అన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం.**



టీడీపీ నాయకులు

కుందుర్పి మే, 27,జనసముద్రం న్యూస్:
అత్యంత ప్రతిష్టాత్మకమైన పసుపు సైనికుల పండుగ మండల కేంద్రంలోని కంబదూర్ 10వ క్లస్టర్ లో క్లస్టర్ స్థాయిలో నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడుకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం
రామ్మోహన్ చౌదరి, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొనగ టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు, అక్కడే టీడీపీ వ్యవస్థపకుడు, నట సార్వభౌముడికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ,
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని సహకారంతో మన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని, కంబదూరు నుంచి పేరూరు రోడ్డును కూడా మనం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డును ప్రారంభించామని, గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో రోడ్లను బ్లాక్ మార్క్ వేసి పోయారని నేడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని కలసి ఆ బ్లాక్ మార్క్ తొలగించారని త్వరలో ఆగిపోయిన రోడ్లన్ని పూర్తి చేస్తామని చెప్పారు. మన తెలుగుదేశం పార్టీకి యువ నాయకుడు, దేశంలో అత్యంత శక్తిమంతమైన నాయకుడు దేశంలో ఏ పార్టీకి లేనంతగా కార్యకర్తలే నా కుటుంబం అంటూ వారికీ భరోసా కల్పించేందుకు ఏకంగా కోటి మందిని సభ్యత్వాలు చేయించి ఈ మద్యే సారధ్య బాధ్యతలు చేపట్టడంతో మరో 40 ఏళ్ళు పార్టీకి డోకా లేదని, పవన్ కళ్యాణ్ గారితో కలసి మరో 15 ఏళ్ళు ప్రభుత్వంలో ఉంటామని అన్నారు, కేంద్ర ప్రభుత్వం సహకారంతో మనకు హార్టికల్చర్ నిధులు వచ్చాయని, 2018లో బీటీపీ పనులను ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం ఒక్క గంపెడు మట్టి కూడా తీయకుండా నిలిపివేశారని, నేడు హార్టికల్చర్ నిధులలో బీటీపీని చేర్చడం, అది కూడా వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారో అన్న క్యాలెండర్ కూడా విడుదల చేశారని, బీటీపీ పూర్తయితే మన ప్రాంతం సస్యశ్యామలం అవుతాయాని అన్నారు. ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యువ నాయకుడు అండగా ఉన్నాడని తెలిపారు.

## ఇందిరమ్మ కాలనీ నందు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలి : రుద్రాల రవి

**జనసముద్రంన్యూస్, దుర్గి, పల్నాడు జిల్లా, మే 27 ;**

మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ నందు సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని జనసేన పార్టీ దుర్గి పట్టణ అధ్యక్షులు రుద్రాల రవి కోరారు.

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగానే ప్రజల సమస్యలు పరిష్కరించడం కొరకు అందుకు ప్రయత్నం చేస్తూ, స్థానిక ఇందిరమ్మ కాలనీ వాసుల కష్టాలు తీర్చడానికి బుధవారం పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణ తేజ ని కలిసి ఇందిరమ్మ కాలనీవాసుల కష్టాలను ఆయనకు వివరించడం జరిగింది, వారితోపాటు నియోజకవర్గ



జనసేన సమన్వయకర్త రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ కృష్ణ తేజ తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## బాలసుబ్రహ్మణ్యం పేరుతో కళా పరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయం.





**- గొప్ప గాయకుడు బాలసుబ్రమణ్యంః ఎమ్మెల్యే జూలకంటి..**
**- స్వర నీరాజనం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి..**

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 27**


మాచర్ల పట్టణంలో గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో పాటల పోటీల వాల్పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. జూన్ 7వ తేదీన ఆదివారం మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో సినిమా పోటీలను నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబులు ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజబోయన మదు యాదవ్, వజ్రం నాయక్,కళ్లం రామంజిరెడ్డి, కొండలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర పార్టీ గా అమరావతి పార్టీ కి ఏపిఎస్ఈసి గుర్తింపు



e incorporated in APSEC records on receipt of a representation from the party and followi
ess under the provisions of Symbol Order, 2001 (APSEC), as was done at Telangana Sta
mission.

**Registered Political Parties without reserved symbol**

| Sl.No | Name of the Party |
|---|---|
| 1 | All Peoples Party |
| 2 | Amaravati Party |
| 3 | Ambedkar National Congress |
| 4 | Andhra Chaitanya Party |
| 5 | Andhra Praja Shakthi Party |

**జనసముద్రంన్యూస్, మే 27;**

అమరావతి పార్టీ కి ఏపిఎస్ఈసి గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర పార్టీ గా అమరావతి పార్టీ ని గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది.

## ప్రభుత్వ బడులే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు – ఎంఈఓ 2 బ్రహ్మయ్య పెద్ద కొత్తపల్లి పాఠశాలలో బడి పండగ కార్యక్రమం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,మే 27:**

బడి పండగ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండలంలోని పెద్ద కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ-2) బ్రహ్మయ్య హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బోధన విధానాలు, ప్రభుత్వ విద్యా సంస్కరణలను పరిశీలించారు.


అనంతరం తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని



తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ టీచర్ గీత, ఉపాధ్యాయుడు హరినాథ్ రెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల టౌన్ లో ఘనంగా జరిగిన క్లస్టర్ -3 డిజిటల్ మహానాడు పండుగ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మే 27;**

తెలుగుదేశం పార్టీ అధినేత, నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిజిటల్ మహానాడు -2026 భాగంగా మాచర్ల పట్టణంలోని క్లస్టర్ -003 కు సంబంధించి బిఎస్ఆర్ కళ్యాణ మండపము నందు ఘనంగా నిర్వహించారు. ఈ మహానాడు కార్యక్రమంలో పాల్గొని, నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించి, కష్టపడుతున్న మహిళ కార్యకర్తలను ఘనంగా సన్మానించి, మహానాడు సంకల్ప సందేశాన్ని అందించడం జరిగింది.

కారిక్రమానికి ముఖ్య అథిధిగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,టీడీపీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇన్చార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, టిడిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మణమూర్తికి ఘన నివాళులర్పించిన దేవినేని అవినాష్

**కుందుర్పి మే, 27,జనసముద్రం న్యూస్:**

కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మణమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు.

ఆయన మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి

లక్ష్మణమూర్తి రెండు సార్లు సర్పంచ్‌గా సేవలందించారని గ్రామ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారన్నారు.

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సంతాపం తెలిపారు.

ఆయన సూచనల మేరకు టీడీపీ నాయకుడు దేవినేని అవినాష్ కుర్లపల్లి గ్రామానికి వెళ్లి లక్ష్మణమూర్తి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా



లక్ష్మణమూర్తి పేరు సంపాదించుకున్నారని తెలిపారు.

ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.

టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో హాజరై అంతిమయాత్రలో పాల్గొన్నారు.

లక్ష్మణమూర్తిసేవలను గ్రామస్తులు స్మరించుకున్నారు.

ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు.



గ్రామంలో పలుచోట్ల సంతాపం వ్యక్తమైంది.

కుటుంబ సభ్యులకు ప్రజలు ప్రగాఢ తెలిపారు.

లక్ష్మణమూర్తి మృతి పట్ల స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు దేవినేని అవినాష్,మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహిమాన్, మాజీసర్పంచులు,రామాంజనేయులు, నరసింహులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు లో ఘనంగా మహానాడు

**జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,మే 27 వ తేదీ:-**

పార్టీ అధినేతలిచ్చిన ఆదేశాలేవైనా తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన క్షేత్రస్థాయి కార్యకర్తలే తెలుగు దేశం పార్టీకి కంచుకోట అని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ రెండు రోజుల మహానాడు పండుగను క్లస్టర్ల పరిధిలో, ప్రత్యేక వేదికల్లో నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ అధినేతలిచ్చే సందేశాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి కార్యకర్తా సంసిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి ప్రత్యేకంగా ముస్తాబైన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం,క్లస్టర్ల వారీగా పసుపు వర్ణాన్ని సంతరించుకుంది.

దీనిలో భాగంగానే నియోజకవర్గంలోని మొత్తం 11 క్లస్టర్ల పరిధిలోనూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభించారు.

ఇదేక్రమంలో 4వ క్లస్టర్ పరిధిలో ఏలూరు అమీనా పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత స్థానిక ఫైర్



స్టేషన్ సెంటర్‌లోని టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే, మేయర్, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ కార్యాలయం చేరుకుని 4వ క్లస్టర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో టిడిపి జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నాటికీ, నేటికీ, ఏనాటికీ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని వెల్లడించారు. పార్టీకి అభివృద్ధి సూచికలుగా నిలిచే కార్యకర్తల క్రమశిక్షణ అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన వ్యాఖ్యానించారు. దాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో క్లస్టర్ల పరిధిలో నిర్వహించ తలపెట్టిన హైబ్రిడ్ మహానాడుకు కార్యకర్తలే అధినేతలనే



నవ్యాలోచనలతో పార్టీ అధినేతలు ముందుకెళ్ళడం ఎంతో ఆదర్శవంతమని వెల్లడించారు. పార్టీ అధినేతలిచ్చే సూచనలు, సలహాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా పాటుపడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి కార్యకర్తలకు సూచించారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ రెండురోజుల మహానాడు పండుగను ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉప్పాల జగదీష్‌బాబు, జిల్లా టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, పలువురు డివిజన్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్.. అన్నమయ్య జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత.. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 27:**

త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలతో, అత్యంత వైభవంగా జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని ఎస్పీ గారు వెల్లడించారు. పండుగ వేళ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లాలోని పోలీస్ అధికారులను సిబ్బందిని ఆయన ఆదేశించారు.

జిల్లాలోని ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశామని,



ముఖ్యంగా సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, మొబైల్ పెట్రోలింగ్ వాహనాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూప్రజల్లోభద్రతాభావంకల్పిస్తున్నామన్నారు. పండుగ పూట ఎలాంటి అపోహలకు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.

మరోవైపు సామాజిక మాధ్యమాలపై పోలీస్ శాఖ ప్రత్యేక పర్యవేక్షణ ఉంచిందని ఎస్పీ గారు స్పష్టం చేశారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక వేదికల్లో సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా గానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా గానీ అభ్యంతరకర పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకోసం సోషల్ మీడియా విభాగాన్ని 24 గంటల పాటు అప్రమత్తం చేశామన్నారు. పండుగ రోజున ప్రార్థనా స్థలాలు, రద్దీగా ఉండే ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేస్తున్నామని, ప్రజల వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు వివరించారు.

## దద్దరిల్లిన మహానాడు పసుపు జెండాలతో కళకళలాడిన అనంతగిరి

**అనంతగిరి మే 28: జనసముద్రం**

అనంతగిరి మండలంలో నిర్వహించిన తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఘన విజయంగా నిలిచింది. మండలమంతా పసుపు జెండాలు, పార్టీ కండువాలతో నిండిపోగా, కార్యకర్తలు మరియు అభిమానుల భారీ హాజరుతో అనంతగిరి ప్రాంతం రాజకీయ ఉత్సాహంతో మార్మోగిపోయింది.

గ్రామాల నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన తెలుగుతమ్ముళ్లతో సభా ప్రాంగణం జనసంద్రమైంది. పార్టీకి ఉన్న ఆదరణను ఈ కార్యక్రమం మరోసారి స్పష్టంగా చాటిచెప్పింది.

ఈ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి మాజీ ఎమ్మెల్సీ, అరకు నియోజకవర్గ అబ్జర్వర్ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం కోసం టిడిపి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.



రానున్న రోజుల్లో పార్టీ మరింత బలపడేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

మండల అధ్యక్షులు సుబ్బారావు అనారోగ్యంతో ఉండటంతో, కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షులు భీమరాజుఆధ్వర్యంలోవిజయవంతంగానిర్వహించారు. కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో సాగిపోవడం, నాయకులుకార్యకర్తల సమన్వయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సభలో పార్టీ నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా హోరెత్తించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి పాంగి రాధిక, పార్లమెంట్ ఉపాధ్యక్షులు రవీంద్ర, అప్పారావు, యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ కుమార్, ఎగువ శోభ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు మట్టం శ్యామ్, ప్రధాన కార్యదర్శి రమేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నాయకుల ప్రసంగాలకు కార్యకర్తలు ఘనంగా స్పందించగా, సభ ప్రాంగణం పసుపుమయంగా మారింది.

మహానాడు విజయవంతం కావడంతో తెలుగు దేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

అనంతగిరి మండలంలో పార్టీ బలోపేతానికి ఈ కార్యక్రమం కొత్త ఊపునిచ్చిందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యకర్తల ఐక్యత, ప్రజల మద్దతుతో రాబోయే రోజుల్లో పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఒంటిమిట్టలో ఘనంగా టిడిపిమహానాడు వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న టిడిపి శ్రేణులు
- హైబ్రిడ్ విధానంలో దిశానిర్దేశం చేసిన పార్టీ నాయకత్వం





**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, మే 27:**
తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం తొలి రోజు బుధవారం ఒంటిమిట్ట మండలంలో ఘనంగా నిర్వహించారు. . రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చమ్మర్తిజగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు హాజరై కార్యక్రమానికి ఉత్సాహభరిత వాతావరణాన్ని తీసుకువచ్చారు. పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుతూ కార్యకర్తలు ఉదయం నుంచే కార్యక్రమ స్థలానికి చేరుకుని పాల్గొన్నారు.
మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల నాయకత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. కార్యకర్తలకు కూర్చోవడానికి సౌకర్యాలు, తాగునీరు, అల్పాహారం భోజనం తదితర ఏర్పాట్లు సమకూర్చడంతో పాటు కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హాజరైన ప్రతి కార్యకర్త తమ హాజరును నమోదు చేసుకోవడం జరిగింది. కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో సాగడం విశేషంగా నిలిచింది.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తదితర ముఖ్య నాయకులు వర్చువల్ విధానంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట దిశ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం వంటి అంశాలపై నాయకత్వం స్పష్టమైన మార్గదర్శకత్వం ఇచ్చింది. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు పేర్కొన్నారు.
కార్యక్రమానికి కార్యకర్తలు ఊహించిన దానికంటే భారీ సంఖ్యలో హాజరుకావడం నాయకత్వానికి ఉత్సాహాన్ని కలిగించింది. ముఖ్యంగా యువత, మహిళా కార్యకర్తలు కూడా చురుకుగా పాల్గొనడం విశేషంగా కనిపించింది. పలువురు కార్యకర్తలు పార్టీ అధినేతల ప్రసంగాలను ఆసక్తిగా వీక్షిస్తూ పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించుకున్నారు. మొత్తం మీద మహానాడు తొలి రోజు కార్యక్రమం ఒంటిమిట్ట మండలంలో ఉత్సాహవంతమైన వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం, నూతనోత్సాహం నింపిన ఈ కార్యక్రమం రాబోయే రాజకీయ కార్యాచరణకు దిశానిర్దేశం చేసినట్లయిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు, సాలా బాద్ బుజ్జి, లాయర్ రామదాసు, శ్రీహరి, మీనీగా వెంకటరమణ, చింత గింజల సుబ్రహ్మణ్యం, జిలానీ, షఫీ, మౌలాలి, శ్రీనివాసులు, ఎంపీటీసీభాషు, బొద్దే వెంకటరమణ , బాలమునెయ్య, శివారెడ్డి, మౌలాలి, కొత్తపల్లి అంజి, జలగం బాలకృష్ణ, ప్రతాప్ నరసింహ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఎన్ కాలేజీ మురళి ని మర్యాదపూర్వకంగా కలిసిన ముప్పాళ్ళ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, మే 27:**
నరసరావుపేట పట్టణంలో గల ఎస్ ఎస్ ఎన్ కళాశాల ఉపాధ్యక్షులు బత్తుల మురళి ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ముప్పాళ్ళ నాగేశ్వరరావు తో పాటు పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, ఏఐటియుసి సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు ఏ.పవన్ కుమార్ కలిశారు.

# పుష్కర్ ఘాట్‌ను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి శాంతమణి




**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 27/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మునికూడలి దేవాన్ష్ పుష్కర్ ఘాట్‌ను జిల్లా గ్రామ పంచాయితీ అధికారి వి. శాంతమణి బుధవారం పరిశీలించారు. రాబోయే పుష్కరాల నేపథ్యంలో ఘాట్ వద్ద చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై ఆమె మండల స్థాయి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. స్థానిక ప్రజలను కలిసి గత పుష్కరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం. భారతి, ఉప ఎంపీడీవో కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, ఎలక్ట్రికల్ విభాగాల అసిస్టెంట్ ఇంజనీర్లు ఏఈలు, ఇతర మండల స్థాయి అధికారులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ లో జరిగే శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 27:**




అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు కోటప్పకొండలో జరిగే రాష్ట్ర స్థాయి యువజన విద్యా-సిద్ధాంతిక-సాంస్కృతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ అందరికీ విద్య ,వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతరం నిరుద్యోగ యువత హక్కుల కోసం పోరాటం చేస్తుందని వారన్నారు. రాష్ట్రస్థాయి యువజన ,విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక, సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 500 మంది యువత కోటప్పకొండకు వస్తున్నారు అని ఈ క్లాసులలో అధ్యాపకులతో శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014లో సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటికి 12 సంవత్సరాల కాలంలో కోటి ఉద్యోగాల కూడా ఇవ్వలేదని, యువతను మోసం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని, ఉద్యోగం ఇవ్వలేక పోతే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలిని, పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, అలాంటి పోరాటంలో యువతను చైతన్యవంతం చేసి వారిని కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేసే విధంగా ఏఐవైఎఫ్ కార్యచరణ రూపొందించబోతుంది అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నున్న సూర్యనారాయణ, హేమంత్ కుమార్, వై చందు, కె.విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఘనంగా 'మహానాడు-2026' ప్రారంభం





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 27/ జనసముద్రం న్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సూచనల మేరకు సీతానగరం మండలంలో 'మహానాడు-2026' వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. క్లస్టర్ల ఇన్‌చార్జ్‌లు గద్దె వెంకటకృష్ణ చౌదరి, వలవల రాజా ఆధ్వర్యంలో మండలంలోని జీవీకే కన్వెన్షన్ హాల్, టిడిపి మండల అధ్యక్షులు గెడ్డం తిమ్మారావు ఆధ్వర్యంలో రఘుదేవపురం సాయిబాబా కళ్యాణ మండపంలో, కాటవరం గ్రామాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరై దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానాడులో ఏర్పాటు చేసిన పౌరాణిక నాటకం, ఎన్టీఆర్ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్య నేతలు ప్రవేశపెట్టిన తీర్మానాలను ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రజలకు, కార్యకర్తలకు వివరించారు. బుధ, గురువారాల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, విచ్చేసిన వారికి భోజన వసతి కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. వర్చువల్ విధానంలో జరుగుతున్న ఈ చారిత్రాత్మక మహానాడును విజయవంతం చేసి పార్టీ ఐక్యతను చాటాలని గద్దె వెంకటకృష్ణ చౌదరి పిలుపునిచ్చారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ ఇళ్లపై పసుపు జెండాలు ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గద్దె నాని, ఓబినేని కృష్ణ చైతన్య, మండ రాంబాబు, కోడేబత్తుల వెంకట దొరాజీ, గుర్రం విజయభాస్కర్, పల్లి శశికళ, చెరుకూరి పణమ్మ, సంగన చిన పోసియ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల త్యాగాలే తెలుగుదేశం పార్టీ పునాదులు..!

- డిజిటల్ విప్లవంతో 'మహానాడు' నభూతో న భవిష్యత్..!
- నియోజకవర్గ పరిశీలికులు తాడిశెట్టి, యువనాయకులు గౌతమ్







**జనసముద్రంన్యూస్, రెంటచింతల/కారంపూడి/దుర్గి, మే 27:**
కార్యకర్తల త్యాగాలే తెలుగుదేశం పార్టీ పునాదులు అని మాచర్ల నియోజకవర్గ పరిశీలికులు తాడిశెట్టి మురళి మోహన్ పునరుద్ఘాటించారు. బుధవారం రెంటచింతల, కారంపూడి, దుర్గి మండలాల్లో టీడీపీ క్లస్టర్ స్థాయి నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన హైబ్రీడ్ విధానంలో డిజిటల్ మహానాడు వేడుకల్లో తాడిశెట్టి, ఎమ్మెల్యే జూలకంటి తనయులు, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి సుడిగాలి పర్యటన చేసి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెంటచింతల మండల కేంద్రంలో క్లస్టర్ -008 కు సంబంధించి మొదుగు లక్ష్మారెడ్డి కళ్యాణ మండపం నందు జరిగిన మహానాడు, ఒప్పిచర్ల క్లస్టర్ 009 కు సంబంధించి శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మండపం నందు జరిగిన మహానాడు, కారంపూడి క్లస్టర్ 010 కు సంబంధించి శ్రీ పద్మావతి శ్రీనివాస కన్వెన్షన్ నందు జరిగిన మహానాడు, దుర్గి క్లస్టర్ 006 కు సంబంధించి శ్రీ సత్యసాయి కళ్యాణ మండపం నందు జరిగిన మహానాడు, ముటుకురు క్లస్టర్-007 కు సంబంధించి శ్రీ చంద్రమౌళేశ్వరరావు గారి కళ్యాణ మండపం నందు జరిగిన మహానాడు వేడుకల్లో పాల్గొని, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ సరికొత్తగా తీసుకుంటున్న విధి విధానాలను కార్యకర్తలకు వివరించి, భవిష్యత్తులో కార్యకర్తల సంక్షేమానికి అధినేత చంద్రబాబు, యువ నాయకులు లోకేష్ ఇచ్చే భరోసా గురించి ప్రసంగించారు. అనంతరం మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయం నుంచి వర్చువల్ గా నేతల ప్రసంగాలను తిలకించారు. మండలాలు వారిగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కార్యక్రమంలో తాడిశెట్టి చదివి వినిపించారు.

**డిజిటల్ విప్లవంతో మహానాడు నభూతో న భవిష్యత్.!**

డిజిటల్ విప్లవంతో మహానాడు నిర్వాహణ నభూతో నభవిష్యతి అని టీడీపీ యువనాయకులు గౌతమ్ జూలకంటి గుర్తు చేశారు. పొదుపు ఆశయాలతో లక్షలాది మంది కార్యకర్తలను వర్చువల్ గా ఒక్క తాటిపైకి తీసుకొచ్చి, పసుపు పండుగను నిర్వహించడం అధినేత చంద్రబాబుకే సాధ్యమని ఆయన కొనియాడారు. కార్యకర్తను అధినేతగా తీర్చడం పార్టీ రథసారధి లోకేష్ లక్ష్యమని చెప్పుకొచ్చారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు పిలుపుతో అందరూ కలిసికట్టుగా వచ్చి పసుపు పండుగను విజయవంత చేసేందుకు భాగస్వాములైనందుకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో గుర్తుతెలియని మగ వ్యక్తి మరణం పోలీసులు దర్యాప్తు ప్రారంభం



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 27**
మాచర్ల టౌన్‌లో సోమవారం వెలివేయబడిన ఒక నిర్జీవ మృతదేహం స్థానికులను ఆందోళనలోకి నెట్టింది. నెహ్రూ నగర్ ఒకవైపు (ఒకటవ లైన్) వద్ద కనుగొనబడ్డ మృతదేహం గుర్తుతేలని ఒక్క వ్యక్తికి చెందినదిగా పోలీసులు తెలిపారు. మృతదేహం దగ్గర ఈ ప్రాంతానికి సంభందించిన పట్టుబడి గూడెమే ఉంది. స్థానికులు ముందు ఈ వ్యక్తిని బిచ్చగాడు అని గుర్తించినట్లు పోలీసులకు సమాచారం అందింది.
ఇది రెండు రోజుల క్రితం జరిగిన సంఘటనగా స్థానికులు పేర్కొంటున్నారు. మాచర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఈ విషయాన్ని తెలియజేయవచ్చునని ప్రజలకు అధికారులు ఇప్పటికే సూచించారు. తాలూకా స్థాయిలో సంబంధిత వ్యక్తి లేదా అతని కుటుంబ సభ్యులకు గుర్తుపట్టడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి.

**పోలీసు ప్రకటన ప్రకారం:**

మృతదేహం తొలి గుర్తింపుపై ప్రస్తుతం ఆధారాలు లేవు; వయసు, పేరును గుర్తించడం మిగిలింది.
మృతదేహాన్ని స్థానిక పోలీసు మరియు మెడికల్ టీమ్ ఘనంగా సేకరించి పోస్టుమార్టం కోసము రవాణా చేశారు.
మరణానికి సంబంధించిన కారణాన్ని నిర్ధారించడానికి ఫోరెన్సిక్ తనిఖీలు, పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.
ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తిస్తే లేదా సంబంధం ఉన్నట్లయితే తక్షణమే మాచర్ల టౌన్ పోలీసు స్టేషన్ (ఫోన్ నంబర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వబడనిది) కు వదిలి సమాచారాన్ని అందించాలని పోలీసులు కోరుతున్నారు.
జిల్లా పోలీసులు మరియు స్థానిక అతిథి అధికారులు సంఘటనపై కట్టి గతిన దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సంఘటన స్థలంలో చూపులైన లేదా కీలక సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులతో సంప్రదింపులు చేపట్టాలని తాలూకా అఫీసర్లు విజ్ఞప్తి చేసారు.

# ప్రజల సౌకర్యార్థం ఎక్స్ రే మిషన్ ప్రారంభం, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 27, 2026: మంచిర్యాల**



జిల్లా ప్రజల సౌకర్యార్థం 2వ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డావ అనిత తో కలిసి ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా వైద్య-ఆరోగ్యశాఖ ద్వారా 23 లక్షల రూపాయల విలువ గల 2వ డిజిటల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని మారుమూల ప్రాంతాలలో క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఈ మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డావ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, టి.బి. సమన్వయకర్త సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి : యాగంటి మల్లికార్జునరావు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 27;**
మాచర్ల పట్టణంలోని పత్తి ఫ్యాక్టరీ నందు గల శ్రీనివాస కళ్యాణ మండపం మరియు బి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం , రామాటాకీస్ నందు తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "వర్చువల్ క్లస్టర్ - 2, 3,4 మహానాడు" కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి మాట్లాడుతూ.. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై నాయకులు విలువైన సూచనలు చేశారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. .

# చరిత్ర సృష్టించిన 'మహానాడు' డిజిటల్ ప్రస్థానం..!

-గిన్నిస్ రికార్డు వైపుగా టీడీపీ మహా వేడుక..!
-కార్యకర్తల సంక్షేమమే శిరోధార్యం..!
-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల/ వెల్దుర్తి/మాచర్ల మండలం, మే 27:**
ప్రధాని పొదుపు ఆశయాలు, చంద్రబాబు దార్శనిక నిర్ణయాలు వెరసి తెలుగుదేశం పార్టీ హైబ్రీడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు మహావేడుకలు గిన్నిస్ రికార్డు సృష్టించబోతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం డిజిటల్ వేదికగా నిర్వహించిన మహానాడు మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జూలకంటి ముందుగా వెల్దుర్తి మండల కేంద్రంలో టీడీపీ కళ్యాణ మండపంలో క్లస్టర్ -005 కు సంబంధించి నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం, తరువాత మాచర్ల పట్టణంలోని క్లస్టర్ -003 కు సంబంధించి శ్రీనివాస కళ్యాణ మండపం నందు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం, క్లస్టర్ -002 కు సంబంధించి మాచర్ల దీూ= కళ్యాణ మండపము నందు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం, క్లస్టర్ -004 కు సంబంధించి శ్రీరామ టాకీస్ నందు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం, చివరగా విజయపురి సౌత్ లో క్లస్టర్ -001 కు సంబంధించి మాతా సరోవర్ రెసిడెన్సీ నందు నిర్వహించిన మహానాడు కార్యక్రమాల్లో పాల్గొని, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీకి కోసం కష్టపడుతున్న మహిళా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. అనంతరం మహానాడు సంకల్ప సందేశాన్ని కార్యకర్తలకు అందించారు. కార్యకర్తలే అధినేతగా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపునిచ్చారని, సంక్షేమ ఫలాలు అందించే విషయంలో ఎటువంటి రాజీలేదని వివరించారు. నా తెలుగుదేశం నా బాధ్యత అన్న నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, సుదీర్ఘకాలం పార్టీ అధికారంలో ఉంటే మంచి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరింత మంచి చెయ్యొచ్చు అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం హయంలో తాను పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.
ఎంతో బాధ్యాయుతంగా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతోందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ పరిధిలోని టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతగిరి మండల యువత సమస్యలను ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ కుమార్

**అనంతగిరి మే 28 జనసముద్రం**
అనంతగిరి మండల యువత ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనంతగిరి మండల తెలుగు దేశం పార్టీ యువత అధ్యక్షులు సంబంధిత అధికారులతో కలిసి ఐటీడీఏ పీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు మరియు గ్రామీణ ప్రాంత యువకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పీవో గారికి వివరంగా తెలియజేశారు.
ముఖ్యంగా మండలంలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల కొరత, క్రీడా మైదానాల అభివృద్ధి అవసరం, గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాల లోపం, రోడ్లు మరియు ఇంటర్నెట్ సమస్యల కారణంగా యువత ఇబ్బందులు పడుతున్న విషయాలను ప్రస్తావించారు. అలాగే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు



తీసుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత యువతలో ఎంతో ప్రతిభ ఉన్నా అవకాశాల కొరత వల్ల వెనుకబడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటీడీఏ మరింత చొరవ చూపాలి" అని అన్నారు.
అలాగే యువతకు స్వయం ఉపాధి అవకాశాల కోసం రుణ సదుపాయాలు, ఉద్యోగ మేళాలు నిర్వహించడం,క్రీడా పోటీలకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి అంశాలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామంలో యువత సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
యువత సమస్యలను ఓర్పుగా విన్న ఐటీడీఏ పీవో సమస్యలపరిష్కారానికితగినచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# కీ. శే.మేడమల్లి పెంచలయ్య నాయుడు రెండవ వర్ధంతి సందర్భంగా భారీ అన్నదానం



**రైల్వేకోడూరు జన సముద్రం న్యూస్ మే 27 నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**
ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం లో 27-05-2026 న ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కడప జిల్లా రాజంపేట మండలం రాజంపేట పట్టణం రామ్ నగర్ నివాసులు మేడమల్లి పెంచలయ్య గారి ధర్మపత్ని శ్రీమతి మేడ మల్లి వెంకటసుబ్బమ్మ మరియు వారి కుమారులు వారి కోడళ్ళు మరియు వారి మనవరాలు, మరియు వారి మనవాళ్లు అద్భుతమైన ప్రత్యేకమైన స్పెషల్ భోజనాలను కీర్తిశేషులు గౌరవనీయులు మేడ మల్లి. పెంచలయ్య నాయుడు గారి ధర్మపత్ని సతీమణి శ్రీమతి వెంకట సుబ్బమ్మ నాయుడు మరియు వారి కుమారులు మేడమల్లి వెంకటేష్ నాయుడు కోడలు మేడమల్లి గ్రీష్మ కుమారుడు మేడమల్లి శ్రీనివాసులు నాయుడు కోడలు మేడమల్లి హేమలత మరియు మనవళ్లు మనవరాళ్ళు మేడమల్లి దేవాన్స్ నాయుడు మేడ మల్లి నికిత శ్రీ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని వారి చేతుల మీదుగా అన్న ప్రసాదములను ప్రత్యేక అన్నదానం ద్వారా వడ్డించారు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు
ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పిల్లల పుట్టిన రోజులకు పెద్దల పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు క్రింది మొబైల్ నెంబర్ ద్వారా ఒక వారం రోజులు ముందుగా రిజిస్టర్ చేసుకొనవల్సిందిగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ బృందం ప్రత్యేకంగా ఒక ప్రకటనలో తెలిపారు 9703105755, 9030068619,8919311024,8501005384.

# ద్వారకాతిరుమల మండలంలో ఘనంగా 'మహానాడు' వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, ద్వారకా తిరుమల మండలంలో తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవం 'మహానాడు' వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని మూడు క్లస్టర్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి, పార్టీ జాతీయ కార్యాలయం నుంచి జరిగిన మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.
వైష్ణవి ఫంక్షన్ హాల్, తిమ్మాపురం పార్టీ ఆఫీసు, మరియు మారంపల్లి పార్టీ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన భారీ డిజిటల్ స్క్రీన్ల ద్వారా పార్టీ అధిష్టానం దిశానిర్దేశాన్ని శ్రేణులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మండల అధ్యక్షులు లంకా



సత్యనారాయణ, మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ, మాజీ జడ్పీటీసీలు దేవరపల్లి వీరాస్వామి చౌదరి, మొగతడకల లక్ష్మీ రమణీ శ్రీనివాస్, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, కార్యదర్శి దాసరి ధనలక్ష్మి, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వర రావు , సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు, మాసిరెడ్డి హరిబాబు, రేగంటి రాంబాబు, ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతమనేని హనుమంతరావు, కంపసాటి నాగ సీత రామకృష్ణ, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షులు లక్కబత్తుల రమేష్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు గంగాధర రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలాజీ, క్లస్టర్ ఇంచార్జిలు పాకలపాటి మధు, మనుబోలు యేసురాజు, గోరంట్ల చంద్రం మరియు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 27, 2026: మంచిర్యాల**
జిల్లాలోని ప్రజల నుంచి స్వీకరించిన సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు సాదా బైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యలు తీర్చేందుకు భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చి భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, ఇందులో భాగంగా సాదాబైనమా దరఖాస్తులను స్వీకరించి విచారణ చేపట్టడం జరుగుతుందని, ఇట్టి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పకడ్బందీగా విచారణ చేపట్టి పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు.
అనంతరం లక్షెట్టిపేట మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి తో కలిసి సందర్శించి కొనుగోలు చేసిన వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, నాణ్యమైన వరి ధాన్యాన్ని మాత్రమే గోదాములకు తరలించాలని, ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.
అంతకుముందు మందమర్రి మండలంలోని సప్తగిరి రైస్ మిల్లును సందర్శించి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిలువ చేయడానికి గోదాముగా మార్చడానికి వీలును పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతన్నలకు రోడ్డుమీద కన్నీళ్ళ...? మూడు గంటల పాటు మెదక్- సంగారెడ్డి రహదారిపై రాస్తారోకో



**కొల్చారం మే 27( జనసముద్రం న్యూస్):-**
లారీల కోసం రైతన్నలు కొల్చారం మండలం రంగంపేటలో రాస్తారోకో నిర్వహించారు. వారం రోజుల నుండి ఏర్పాటుచేసిన రంగంపేట, పైతర, రంగంపేట సహకార సంఘం పరిధిలో తుక్కాపూర్, కొనాపూర్, మాందాపూర్ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం లారీలు రాకపోవడంతో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు దాన్యం తడిసి ముద్దయింది.
దీంతో ఆగ్రహించిన రైతన్నలు ఒక్కసారిగా మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై రాస్తారోకో కు దిగారు.
జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్యం మూలంగా ధాన్యంతరలింపులో జాప్యం జరుగుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రంగంపేటకు వచ్చి ధాన్యం తరలింపు పై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస చారి, ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ లు రైతుల వద్దకు వచ్చి నచ్చజెప్పినప్పటికీ రైతులు ఆందోళన విరమించలేదు. జిల్లాస్థాయి అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇస్తే తప్ప ఆందోళన



నిర్మించేది లేదన్నారు.దీంతో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జగదీష్, జిల్లా పౌరసరఫరల శాఖ అధికారి నిత్యానంద రంగంపేటకు చేరుకొని ప్రతిరోజు లారీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని వారం రోజుల్లో కొనుగోలు కేంద్రంలో మొత్తంధాన్యం తరలిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు అరిగే రమేష్, ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, సర్పంచ్ల ఫోరం మండల శాఖ అధ్యక్షులు రవితేజ రెడ్డి, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు సంతోష్ రావు, రంగంపేట సర్పంచ్ అరిగే విజయ్ స్వర్ణలత, ఉపసర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన సర్పంచ్.



**కొల్చారం, మే 27( జనసముద్రం న్యూస్):-**
కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు బుధవారం రైతులతో కలిసి కల్లాలను పరిశీలించారు. మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో వడ్ల కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం అద్దం పట్టినట్టు కనిపిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరే రవీందర్ , బిఆర్ఎస్ నాయకులు దత్తు రావు, అరే శివాజీ, అజయ్, కృష్ణ, శేఖర్, చంద్రయ్య, భాగయ్య, మల్లేశం, దేవయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, మే 27 : జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జిల్లాలో 2026 ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.

బుధవారం ఉదయం కలెక్టర్ చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి షెడ్యూల్, విధివిధానాలను వివరించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలను క్షుణ్ణంగా నవీకరించడం, ధ్రువీకరించడం, తప్పులను సరిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు చురుకుగా సహకరించాలని కోరారు.

ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జూన్ 5 నుంచి 14 వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ, ఫారంల ముద్రణ వంటి పనులు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారని తెలిపారు. అదే సమయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.

జూలై 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు, అదే రోజు నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం జూలై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు అభ్యంతరాల పరిశీలన, పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితాను అధికారికంగా విడుదల చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.

దేశవ్యాప్తంగా ఒక వ్యక్తికి ఒకే ఓటు హక్కు ఉండేలా చూడడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకుశుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు, మే 27 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

సమాజంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటూ ఆనందంగా జీవించాలనే గొప్ప సందేశాన్ని ఇచ్చే పండుగ బక్రీద్ అని రాష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికి మంత్రి ఒక ప్రకటనలో శు భాకాంక్షలు తెలియజేశారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి అకాంక్షించారు.

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయాన్ని అందిపుచ్చుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు




**నెల్లూరు, మే 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలనిమంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ దేవుని పై విశ్వాసం ఉంచి సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియజేస్తుందని, తమకు ఉన్నదాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగజేస్తుందన్నారు.

రాష్ట్రంలోని ముస్లింలందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని, రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు

# జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల బక్రీద్ శుభాకాంక్షలు



**నెల్లూరు, మే 27, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

దానధర్మాలకు, త్యాగాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో బక్రీద్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, జిల్లాలోని ముస్లింలందరూ భక్తి శ్రద్ధలతో ఆనందంగా బక్రీద్ పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండి అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి

94941 84136

fb/janasamudram

www.janasamudram.com

www.epaper.janasamudram.com

youtube / janasamudram.com

# అత్యాధునిక వసతులతో ద్వారకాతిరుమల కొత్త క్యూ కాంప్లెక్స్.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఈవో.



నూతన క్యూ కాంప్లెక్స్ లో భక్తులు.



నూతన క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉన్న భక్తులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు ఇకపై స్వామివారి దర్శనం మరింత సుఖవంతం కానుంది. రూ. 12.50 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక శాశ్వత క్యూ కాంప్లెక్స్‌ను దేవస్థానం అధికారులు బుధవారం ఉదయం నుంచి భక్తుల కోసంపూర్తిస్థాయిలోఅందుబాటులోకితీసుకువచ్చారు. భక్తులు క్యూలో వేచి ఉండే సమయాన్ని సౌకర్యవంతంగా మార్చేందుకు ఈ కాంప్లెక్స్‌లో అధునాతన వసతులను కల్పించారు.ఇందులో మొత్తం 6 కంపార్ట్‌మెంట్లు ఉన్నాయి. మొత్తం కంపార్ట్‌మెంట్‌లో 4500 మంది భక్తులు హాయిగా కూర్చునేలా స్టీల్ బల్లలను ఏర్పాటు చేశారు.ప్రతి కంపార్ట్‌మెంట్‌లో 5 సీసీ కెమెరాలు, భక్తులకు స్వామివారి వైభవాన్ని, నిత్య కైంకర్యాలను తెలియజేసేలా క్యూ కాంప్లెక్స్ హాల్‌లలో పెద్ద ఎత్తున వీడియో వాల్స్‌ను ఏర్పాటు చేశారు. దీనివల్ల భక్తులు భక్తిభావంతో స్వామివారిని స్మరించుకుంటూ సమయాన్ని గడపవచ్చు మరియు సెంట్రలైజ్డ్ సౌండ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. వేసవి ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం, ప్రతి కంపార్ట్‌మెంట్‌లో ఒక భారీ హెచ్‌పీఎల్‌ఎస్ సీలింగ్ ఫ్యాన్‌తో పాటు, 12 సాధారణ సీలింగ్ ఫ్యాన్లను అమర్చారు.క్యూ కాంప్లెక్స్ పక్కనే మరుగుదొడ్లను నిర్మించారు. ప్రతి కంపార్ట్‌మెంట్ నుండి వాటికి వెళ్లేందుకు ప్రత్యేక ఎగ్జిట్ మార్గాన్ని కల్పించారు.

కొత్త క్యూ కాంప్లెక్స్ ప్రారంభంతో, దర్శనానికి వచ్చే భక్తుల మార్గాల్లో అధికారులు స్పష్టమైన మార్పులు చేశారు జంట గోపురాల మీదుగా నూతన అనివెట్టి మండపంలోకి ప్రవేశించాలి. అక్కడి నుంచి కొత్త క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లకు చేరుకోవాలి. ఆపై దక్షిణ రాజగోపురం ద్వారా స్వామివారి దర్శనానికి వెళ్లాలి. దర్శనానంతరం తూర్పు రాజగోపురం ద్వారా బయటకు వచ్చి, పాత అనివెట్టి మండపం, షాపింగ్ కాంప్లెక్స్ మీదుగా పార్కింగ్ ప్రాంతానికి వెళ్లాలి.వీఐపీలు, వీవీఐపీలు తూర్పు రాజగోపురం మీదుగా ప్రవేశించాలి.గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, రూ.500 అంతరాలయ దర్శన భక్తులు, నిత్య కల్యాణంలో పాల్గొనేవారు ఉత్తర రాజగోపురం మీదుగా ప్రవేశించాలి.

అర్చక స్వాములు పడమర రాజగోపురం మీదుగా ప్రవేశించేలా ఏర్పాట్లు చేశారు.ఈ కొత్త దర్శన వ్యవస్థను ఆలయ ఈఓ వేంద్ర త్రినాధ రావు, ఈఈ డీవీ భాస్కర్ రావు స్వయంగా పర్యవేక్షించారు. ఈ అత్యాధునిక క్యూ కాంప్లెక్స్ అందుబాటులోకి వచ్చిన రావడంతో, భక్తులకు క్యూలైన్లలో వేచి ఉండే ఇబ్బందులు తొలగి, స్వామివారి దర్శనం మరింత ప్రశాంతంగా జరుగుతుందని దేవస్థానం అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ ఈవో , ప్రధాన అర్చకులు మాట్లాడుతూ...శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే వేలాది మంది భక్తులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ద్వారకా తిరుమల దేవస్థానం కీలక అడుగులు వేసింది. భక్తులు దర్శనం కోసం వేచి ఉండే క్యూ కాంప్లెక్స్‌లలో నాణ్యమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు దేవస్థానం ప్రతినిధులు మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పి వీ ఎస్ ఎస్ ఆర్ జగన్నాథచార్యులు, ఏఈవోలు పి.నటరాజారావు, ఎం దుర్గారావు, ఐ .రమణ రాజు, కే .కిషోర్, ఐ వి .రామారావు, డి ఈ టి. సూర్యనారాయణ,ఇంజనీరింగ్అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 27, 2026:**





ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని, 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు. గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం, బాలాజీ గోదాము, షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్, సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండల అధ్యక్షులు చల్ల విశ్వంభర్ రెడ్డి, చెన్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందుపట్ల పాపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ గౌడ్, గోనె నరసయ్య, ముక్త శ్రీనివాస్, చందుపట్ల జనార్దన్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు బల్ల వెంకటేష్, అంజన్ గౌడ్, ఆకుల రవి కుమార్, గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు

# జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు..!



**జనసముద్రంన్యూస్, మాచర్ల,మే 27;**

మాచర్ల ఎమ్మెల్యే నేడు ఉదయం 10 గంటలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తారు.

ఉదయం 10.30 నిమిషాలకు రెంటచింతల మండల కేంద్రంలో మొదుగు లక్ష్మారెడ్డి కళ్యాణ మండపంలో జరిగే డిజిటల్ మహానాడు రెండో రోజు వేడుకల్లో, ఉదయం 11 గంటలకు కారంపూడి మండలం కేంద్రంలోని శ్రీ పద్మావతి కన్వెన్షన్ నందు జరిగే రెండో రోజు మహానాడు వేడుకల్లో, ఉదయం 11.30 నిమిషాలకు కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో జరిగే రెండో రోజు మహానాడు వేడుకల్లో, మధ్యాహ్నం 12 గంటలకు దుర్గి మండలం కేంద్రంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగే రెండో రోజు మహానాడు వేడుకల్లో, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు దుర్గి మండలం, కోలగుట్ల గ్రామంలో చంద్రమౌళేశ్వరరావు కళ్యాణ మండపంలో రెండో రోజు జరిగే మహానాడు వేడుకల్లో పాల్గొంటారు. కావున ఆయా మండలాల, నియోజకవర్గ స్థాయి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తప్పనిసరిగా హాజరుకాగలరని మాచర్ల శాసనసభ్యులు వారి కార్యాలయం తెలియజేసింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

## జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

## సంప్రదించండి..

## 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram